

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 23 నవంబరు 2025 పేజీలు 8


## ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తుంది

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- మహిళలకు ఇందిరమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ బాధావత్ సంతోష్





**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ, కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎక్సైజ్, పురావస్తు, సాంస్కృతిక మరియు పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మహిళలకు చీరలు, లబ్ధిదారులకు పథక చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి మహిళ అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని, మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే ముందు 22 మంది ముఖ్యమంత్రులు కలిపి చేసిన అప్పు 65 వేల కోట్లు కాగా, గత పదేళ్లలో కేసీఆర్ పాలనలో అప్పులు ఎనిమిది లక్షల కోట్లు దాటడంతో ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని వివరించారు. తులం బంగారం, మహిళలకు 2,500 రూపాయల సాయం వంటి హామీల అమలు కోసం కొంత సమయం పడుతుందని, కుటుంబాలు ఎలా అప్పులు చేసి జీవనం కొనసాగిస్తాయో అదే విధంగా రాష్ట్రం కూడా ఆర్బీఐ%-%వరల్డ్ బ్యాంకుల నుండి అప్పులు తీసుకుని సంక్షేమం అందిస్తున్నదని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో చేసిన అప్పులపై ప్రతినెల 6,500 కోట్ల వడ్డీ భారం రాష్ట్రంపై పడుతుండటంతో హామీల అమలు ఆలస్యమవుతున్నదని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబంలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే దృష్టితో ఉదయం ఐదు గంటలకు లేచి వ్యాయామం చేసుకునే అలవాటు పెంచుకోవాలని, ఎంత సంపాదించినా ఆరోగ్యం లేకపోతే జీవితం వృథా అవుతుందని ప్రజలకు సూచించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో కొత్తప్రభుత్వ ఏర్పాటుతో ఇప్పటివరకు 25 కోట్ల రూపాయల ఎల్ఓసీ, సీఎం రిలీఫ్ చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. మహిళలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు రావాల్సిందిగా ఆయన

మిగతా 2లో

## డిసెంబర్ 1న మక్తల్‌కు ముఖ్యమంత్రి రాక

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి,కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ డా. వినీత్



**మక్తల్ సూర్య న్యూస్** వచ్చే నెల డిసెంబర్ 1న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏ .రేవంత్ రెడ్డి మక్తల్‌కు విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం మక్తల్ లో సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఎం డిసెంబర్ 1న మక్తల్ మండల పరిధిలోని గొల్లపల్లి శివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన, భూమిపూజ చేసే దాదాపు 20 ఎకరాలలోని స్థలాన్ని మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. అలాగే కాట్రేపల్లి వద్ద మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులకు భూమిపూజ,మక్తల్ నుంచి నారాయణ పేట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు సీఎం భూమిపూజ చేయనున్నారు. ఆయా పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. అనంతరం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ డాక్టర్‌వినీత్‌తో కలిసి సీఎం మక్తల్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు.గొల్లపల్లి వద్ద సీఎం హెలిప్యాడ్ ఏర్పాట్లను చూసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ ఏర్పాట్లు, అక్కడి నుంచి సీఎం బై రోడ్ నుంచి వస్తారని, రహదారి పొడవునా భద్రత, రహదారుల వెంబడి చెట్ల పొదలు తొలగించాలని చెప్పారు. కాట్రేపల్లి వద్ద మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పై లాన్ ఏర్పాటు, ఆ తర్వాత మక్తల్ - నారాయణపేట బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. భూమిపూజ అనంతరం ముఖ్యమంత్రి మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారని, ఆలయం వద్ద ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు.అనంతరం గొల్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన



మిగతా 2లో

## సన్నధాన్యం బోనస్ రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జిల్లాలో రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు కోసం వానాకాలం (ఖరీఫ్) 2025%-%26 సీజన్ సందర్భంగా మొత్తం 190 కొనుగోలు కేంద్రాలు నవంబర్ మొదటి వారం నుండి ప్రారంభించడం జరిగింది కొనుగోలు కార్యక్రమం క్రమంగా వేగం అందుకుంటూ, నేటి వరకు 13,705 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2,394 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 320 మంది రైతులకు రూ. 4.33 కోట్లు ఎంఎస్పి చెల్లింపులు జారీ చేయడం జరిగింది. కొనుగోలు వేగవంతం, కేంద్రాల ఇన్‌చార్జీలద్వారా ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయడానికై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి అధ్యక్షతన సమీక్షలు నిర్వహిస్తూ కొనుగోలు కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ సీజన్‌లో పోల్కంపల్లి పి పి సిలో (5) మంది రైతులు 304.800 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని విక్రయించగా, వారికి ఎం ఎస్ పితో పాటు బోనస్ మొత్తం రూ. 1,52,400/-ను ప్రభుత్వ ఖాతా నుండి జమ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎమ్మెస్పి జమ అయిన తరువాత బోనస్ మొత్తం కూడా ఒక వారంలోపే రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 78 మంది రైతులకు సంబంధించిన బోనస్ మొత్తం రూ. 21.67 లక్షలు ప్రభుత్వ ఖాతా నుండి ప్రాసెస్‌లో ఉండగా, ఇవి తదుపరి 2%-%4 రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు దళారులను నమ్మి తమ పంటను తక్కువ ధరకు అమ్మకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే తీసుకురావాలని జిల్లా అధికారులు విజ్ఞప్తి చేశారు. బోనస్ అందదనే వదంతులను నమ్మవద్దని, అన్ని చెల్లింపులు విధివిధానాల ప్రకారం జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే వారం నుండి ధాన్యం కొనుగోళ్లు ఇంకా వేగం సంతరించు కుంటాయని అధికారులు తెలిపారు. రైతుల వివరాలను సమయానికి ఓపిఎంఎస్ లో నమోదు చేయుటకు పిపిసి మరియు ట్యాబ్ ఇన్‌చార్జీలతో రోజువారీ సమీక్షలు జరుపుతూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసింది
- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట సూర్య న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులను రానివ్వనని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు శనివారం చిన్న చింతకుంట మండల కేంద్రంలోని జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు కో జెంట్ ఫార్మాద్వారా స్కూల్‌షూస్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ పాల్గొని విద్యార్థులకు స్కూల్ షూస్ టై బెల్టు లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు గతఎన్నికల్లో నేను ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, పలు పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు ఏర్పాటుతోపాటు కాలినడకన వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం జరిగిందని,



మిగతా 2లో

## అందరు శిరస్త్రాణం ధరించి ప్రమాదాలనుంచి ప్రాణాలు కాపాడుకోండి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** అదనపుకలెక్టర్ రెవెన్యూమధుసూదన్ నాయక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్నిసెక్షన్‌ల సిబ్బంది శిరస్త్రాణం ధరించడం వలన వారికీ పెన్నులు బహుకరించడం జరిగింది. కలెక్టరేట్ సిబ్బందిని ఆదర్శంగా తీసుకొని అన్నిశాఖల సిబ్బంది ఎవరైతే కలెక్టర్ కార్యాలయం ప్రతి రోజు ద్విచక్ర వాహనం తో విధులకు హాజరు అవుతున్నారో వారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి రావాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏ వొ సువర్ణ రాజు పాల్గొన్నారు.

## ఆత్మకూరుకు భవిష్యత్తులో మంచి రోజులు



**ఆత్మకూర్/మేజర్ న్యూస్:** ఆత్మకూరు ప ట్ట ణా ని కి భవిష్యత్తులో మంచి రోజులు రానున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జూరాల గ్రామం దగ్గర కృష్ణా నదిపై హై లెవెల్ వంతెన నూతనంగా నిర్మించబోయే ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి పరిశీలించారు. 123 కోట్ల వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మితమవుతుందని అందుకోసమని డిసెంబర్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటు ఆత్మకూరు జూరాల కృష్ణానదిపై వంతెన అటు గద్వాల జిల్లా కొత్తపల్లి గ్రామం దగ్గర వరకు నిర్మించ తలపెట్టినట్లు దీనికోసం టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు గౌడ్ జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ మండల నాయకులు పరమేష్ నల్గొండ శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా జూరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువుల ఖర్చులతో ప్రతి గ్రామం సంవత్సరానికి 50 లక్షల నుండి ఒక కోటి రూపాయల వరకు భారం వెచ్చిస్తోందని పేర్కొంటూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే విద్యా ఖర్చులు తగ్గి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. గ్రామాల్లో రచ్చబండ వద్ద సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకొని, కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ నాయక్, డిఆర్డీవో చిన్న ఓబులేష్, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, సింగిల్ విండో చైర్మన్ బి.శ్రీనివాస్, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఎండి నిరంజన్, జిల్లా మండల స్థాయి అధికారులు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో నాగేంద్రం, మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు. మొత్తం 66 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ మహిళా యూనిఫామ్ చీరలు పంపిణీ చేయడం జరిగింది.

## డిసెంబర్ 1న మక్తల్‌కు ముఖ్యమంత్రి రాక

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ సభకు సీఎం హాజరు అవుతారని, బహిరంగ సభకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే ప్రజాప్రతినిధులు,ప్రజల వాహనాలను నిలిపేందుకు అవసరమైన స్థలాన్ని, వీఐపీల వాహనాల పార్కింగ్, మైక్‌సెట్, ఎల్ఈడీ తెరల ఏర్పాటు, బహిరంగ సభకు అవసరమైన మిగతా ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి మినిట్ టూమినిట్ పర్యటన షెడ్యూల్ ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటనలో ఎక్కడా ప్రోటోకాల్ తప్పవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిఆర్డిఏ మొగులప్ప, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీధర్, ఆర్ అండ్ బి ఈఈ వెంకట రమణయ్య, పంచాయత్ రాజ్ ఈఈ హిర్యా నాయక్, విద్యుత్తు శాఖ ఎస్.ఈ. వెంకటరమణ, డీ. వై.ఎస్.ఓ వెంకటేష్, డీపీఆర్ఓ రషీద్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా 6 నుండి 10 పదవ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్‌షూస్‌తో పాటు టై, బెల్ట్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు, విద్యాపరంగా ఎలాంటి సహకారానైన అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని జియంఆర్ తెలియజేశారు. మనపిల్లలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేశారని, అంతేకాక అడిగిందే తడవుగా పల్లమరి వద్ద ఐటిఐ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కాలేజ్ ను మంజూరు చేశారని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీ కాలేజీ తీసుకువచ్చామని, చిన్నచింతకుంట మండల కేంద్రానికి జూనియర్ కాలేజ్ ను తీసుకు వచ్చామని, గత పదేళ్ళలో బిఆర్ఎస్ చేయలేనిది, కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప అప్పల సింగల్ విండో అధ్యక్షులు సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి మండల విద్యాధికారి పి మురళీకృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి అనిల్ రెడ్డి వెంకటేష్ మహమూద్ వజీర్‌బాబు మొగిలన్న శేఖర్ ప్రతాప్ గూడూరు శేఖర్ నాగరాజ్ సురేష్ పాఠశాలలప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్ ఎస్ రాజులు పాస్టర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట సూర్య న్యూస్** చిన్న చింతకుంట మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు ఎస్ ఆర్ శ్యాంసన్ తండ్రి ఎస్ ఎస్ రాజులు పాస్టర్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు కు ప్యాక్చర్ అయ్యి ఆపరేషన్ చేయించుకున్న రాజులు పాస్టర్ ను శనివారం ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి ఆయన నివాసా గృహానికి వెళ్లి పరామర్శించారు యాక్సిడెంట్ ఏ విధంగా జరిగింది అని రాజులు పాస్టర్ ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు . పరామర్శించిన వారిలో టీపీసీసీ కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి దేవరద్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వెంకటేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమూద్ కాంగ్రెస్ నాయకులు వజీర్ బాబు జైపాల్ రెడ్డి ఎస్ శేఖర్ ప్రతాప్ గూడూరు శేఖర్ భరత్ కుమార్ రెడ్డి జయరాజ్ మొగిలన్న ఖాజ మైనొద్దీన్ పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికుని కుటుంబానికి చేయూత



**దేవరకద్ర సూర్య న్యూస్:** దేవరకద్ర మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది గోపి నర్సింహులు మరణించినందున సందర్భంగా వారి కుటుంబానికి మున్సిపల్ కార్యాలయ అవుట్ సోర్సింగ్ సిబ్బంది మరియు అందరూ కలిసి తమవంతుగా అక్షరాల రూ.26,000/- ఆర్థిక సాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిబ్బందులు అందరూ పాల్గొన్నారు.

## లోకపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రఘువీర్ యాదవ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** ఈ నెల 25 న సదర్ సయ్యాట సదస్సు విజయవంతం కోసము లోకాయపల్లి గోపాల స్వామి గుడిలో శనివారం అఖిలభారత యాదవ మహాసభ జిల్లా శాఖ తరపున కన్వీనర్ రఘువీర్ యాదవ్ ప్రత్యేక పూజలు చేయించారు ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ జిల్లా కోశాధికారి చిన్నయ్య యాదవ్ పట్టణ అధ్యక్షులు కొండ చెన్నకేశవ యాదవ్ ప్రధాన కార్యదర్శి గంటన్నగారి వెంకటేష్ యాదవ్ అభినందన్ ఫంక్షన్ హాల్ పట్టణ కోశాధికారి బైరంకొండ నరసింహులు యాదవ్ గుడి కమిటీ మాజీ కోశాధికారి

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో ప్రశంస పత్రాలు అందుకున్న క్రీడాకారులు



**మక్తల్ సూర్యన్యూస్** తెలంగాణరాష్ట్రటెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ అగ్రవాల్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా టెన్నికాయిట్ రింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19 నుండి 21వరకు హనుమకొండ ఐడిఎల్ పాఠశాలలో జరిగిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో మక్తల్ పట్టణంలోని కేరళ స్కూల్ బాలికలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, కోచ్ జుట్ల రాధిక ఆధ్వర్యంలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను,క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో మంజుల,ఆరోస్థానం వైష్ణవి,ఏడో వస్తానం ఫైజా, ఎనిమిదవ స్థానం అశ్విని, తొమ్మిదవ స్థానం, చైత్ర, పదవ స్థానం,మాళవిక పదకొండవ స్థానం, అనూష పనేండవ స్థానం సంపాదించి మెడల్, ప్రశంసాపత్రాలు పొందినట్లు పాఠశాల డైరెక్టర్ యం మీరా, ప్రిన్సిపల్ అజయ్యేష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలుపుతూ, రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటిన ఏడు మంది రింగ్ బాల్ క్రీడాకారిణులను, అందుకు కృషి చేసిన కోచ్ జుట్లరాధికను ఈ నెల 22న పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్యేష్, శోభన మేడం, ఘనంగా సన్మానించి అభినందించారు. పాఠశాల డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్ బి.గోపాలమునుఘనంగా సన్మానించిఅభినందించి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్ని కైట్ క్రీడల్లో ప్రతిభను చాటిన బాలికలను జిల్లా అధ్యక్షురాలు బి.దీప, కోశాధికారి డి.రాము అభినందించారు. అరుణ, నరేందర్, ఉపాధ్యాయులకు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీ సీ కుంట పీ హెచ్ సీ లో పాముల భయం



**చిన్నచింతకుంట సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాములు సంచారం చేస్తుండడంతో నర్సులు రాత్రి పూట డ్యూటీలు చేయాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని డ్యూటీలు చేస్తున్నారు గతంలో కూడా ఇదే విధంగా పాములు సంచారము చేస్తున్నాయి ప్రస్తుతం శనివారము రాత్రి ఆసుపత్రిలోకి నాగుపాము రావడంతో డ్యూటీలో ఉన్న స్టాప్ నర్సు స్వప్న భయంతో బయటికి వచ్చి తెలిసిన వ్యక్తులకు ఫోన్ చేయడంతో అక్కడ చేరుకొని నాగుపామును చంపేయడం జరిగింది ఆసుపత్రి పక్కల పురాతనమైన పాత ఆసుపత్రి బిల్డింగ్ ఉండడంతో అక్కడ నుంచి పాములు ఆసుపత్రిలోకి రావడం జరుగుతుంది. గత కొన్ని రోజులుగా మూడు నాలుగు కట్ల పాము నాగు పాములు ఆసుపత్రిలోకి రావడం జరిగింది అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పక్కన శిథిలావస్థలో ఉన్న బిల్డింగును తొలగించి పాముల భయం నుంచి కాపాడాలని ఆస్పత్రి సిబ్బంది కోరుతున్నారు

## ఉత్తమ సేవలకు గుర్తింపు : పీ.వెంకటయ్యను సన్మానించిన అడిషనల్ కలెక్టర్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** వృద్ధులకు సేవలందిస్తున్న వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్యను నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్, డిడబ్ల్యూలో రాజేశ్వరిలు సత్కరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డీడబ్ల్యూవో రాజేశ్వరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో గత 16 సంవత్సరాలుగా వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అన్ని విధాలుగా తోడుగా ఉంటూ, సేవలందిస్తున్న నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య ను అడిషనల్ కలెక్టర్ అమరేందర్, బిడబ్ల్యూవో రాజేశ్వరి లు అభినందిస్తూ శాలువా, మెమొంటోతో సత్కరించారు. వృద్ధులకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లాలోని పలువురు సీనియర్ సిటిజన్స్ నాయకులు, అధికారులు, బిజినపల్లి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రాణి కుమారి, పలువురు వృద్ధులు తదితరులు ఉన్నారు.

## ఫ్రూట్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలతో రిషి హై స్కూల్ విద్యార్థులు



**మరికల్ సూర్య న్యూస్:** ఫ్రూట్స్ డే సందర్భంగా రిషి హై స్కూల్ మరికల్ పట్టణ కేంద్రంలో ప్రత్యేకంగా పాఠశాలవిద్యార్థులతో ఆనందభరితంగా కార్యక్రమాలని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధరకాల పండ్లతో వాటి గురించిఅవగాహన పెంచే విధంగా సృజనాత్మక ప్రదర్శనలు చేశారు.చిన్నారులు తమతమ తరగతుల వారీగా పండ్ల ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలు మరియు వాటి వినియోగంపై ఆకర్షణీయమైన మోడల్స్, డ్రెస్సింగ్, స్పీచెస్ ద్వారా అద్భుతంగా ప్రదర్శన చేయడం జరిగింది. కరస్పాండెంట్ రమేష్ శెట్టి. ప్రిన్సిపల్ సోజిష్. స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్. సీనియర్ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి.ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఎస్‌జేఎఫ్ పాఠశాలల సమాఖ్య వాలీబాల్ -అండర్ 14 సంవత్సరాల బాలబాలికల వాలీబాల్ క్రీడా పోటీలు మరియు ఎండికలు ఈ రోజు జిల్లా కేంద్రములోని స్టేడియం మైదానంలో జరిగాయి. జిల్లాలోని 13 మండలాల నుండి దాదాపు 260 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గౌరవ ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ హాజరైనారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి డీఈఓ గోవిందరాజు పాల్గొన్నారు. ప్రారంబోత్సవ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ గారు మాట్లాడుతూ వాలీబాల్ క్రీడా అనేది చాలా ప్రాముఖ్యత కలిగిన ఆట అన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కలిగిన వారు ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారని అన్నారు. నారాయణపేట జిల్లా సిఎం జిల్లా అని అలాగే ప్రభుత్వం క్రీడాల పట్ల అభివృధి చేస్తుంది అని ఏఎంసి చైర్మన్ సదశివారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసివైస్ చైర్మన్ హన్మంతు, రత్నయ్య, వెంకటప్ప, అనంతసేన, సాయినాథ్, రామకృష్ణ, నర్సింహారెడ్డి, శ్రీధర్, వేణు, పారిజాత, రాజేశ్వరి, అక్తర్, బసంతరెడ్డి లు పాల్గొన్నారు. ఇక్కడ ఎంపిక కాబడిన విద్యార్థులు 24 వ తేదీ గద్వాల్ లో జరుగు ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడ పోటీలలో పాల్గొంటారు

# నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని నిరసన



**అమరచింత, సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సిఐటియు అనుబంధ సంఘాలు మున్సిపల్ కార్మిక సంఘం, ఆశా వర్కర్ల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలపై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్. ఎన్. రమేష్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం సుధీర్ గా కాలంగా త్యాగాలు, ఆందోళనలు, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కలగర్భంలో కలిసిపోయావని ఆందోళన చెందారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ నాలుగు లేబరు కోడ్ లను అమలు చేసి కార్మిక రంగానికి తీవ్ర ద్రోహం చేసేటట్లు కుట్రలు చేస్తోందని ఆయన కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బీహార్ ఎన్నికలలో ఎన్ డి ఏ ప్రభుత్వం మెజార్టీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేయడంలో వేగవంతం చేస్తున్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడ్ లను అమల్లోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని ఆయన తెలిపారు. తక్షణమే ఈ లేబర్ కోడులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాల వల్ల అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నష్టం జరుగుతుందని రమేష్ పేర్కొన్నారు. ఈ నాలుగు లేబర్ కోడలు అమల్లోకి వస్తే కార్మికులు సమ్మెకు హక్కుతో పాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని ఆయన ఆందోళన చెందారు. దేశంలోని జాతీయ కార్మిక సంఘాలు, కార్మిక రంగ నిపుణులు, ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజం, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నావని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబరు కోడులను తక్షణమే విరమింపు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మిక ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. అజయ్, సిఐటియు జిల్లా నాయకులు ప్రభాకర్, ప్రేమ్ కుమార్, వెంకటేష్ ,కాకి శ్రీను, హరికృష్ణ, సునీల్, బాలేశ్వరమ్మ, వజ్రమ్మ, రేణుక లత, వెంకటేశ్వరమ్మ, సునీత, పుష్ప, సుజాత, రసీదా తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీపై అవగాహన : సంతకాల సేకరణ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, జిల్లా విజిలెన్స్ %ఢ% మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెల్తూరి రేణయ్య ఆధ్వర్యంలో ఉప్పునుంతల మండలంలో ఓటుచోరీ అంశంపై అవగాహన కార్యక్రమం, సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రేణయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఓటర్ జాబితాల్లో జరుగుతున్న అసంగతులపై ప్రజలకు చైతన్యం కల్పించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం కలిసి ఓటర్ల వివరాల్లో జోక్యం చేసుకుంటున్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దేశ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 2025 ఆగస్టులో ఈ అంశాన్ని మొదటగా ప్రస్తావిస్తూ, ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ఎన్నికల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%) ప్రక్రియను ప్రతిపక్ష అనుకూల ఓటర్లను తొలగించేందుకు, నకిలీ పేర్లు జోడించేందుకు “ఆయుధంలా ఉపయోగిస్తున్నారని” రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను నాయకులు గుర్తుచేశారు. ఈ ఆరోపణలకు మద్దతుగా ప్రజల నుంచి “కోట్ల సంతకాలను” సేకరించి కేంద్ర ప్రభుత్వంపై అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక యువ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు : మద్దూరు ఎస్సై విజయ్ కుమార్



వ ం ద ్ ద ా ం ు **సూర్యన్యూస్:** మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. శనివారము మద్దూరు బస్టాండు ప్రధాన చౌరస్తాలలో పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పోలీసులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


**మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు**

డిస్‌ప్యూట్ నెంబరు. 50/2024.
మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్‌ప్రైవేట్ లిమిటెడ్, ఆదోని బ్రాంచి. ...డిస్‌ప్యూటెంట్
వర్సెస్
పి.రేణుకాదేవి మరియు 4 ఇతరులు
.. అపోనెంట్స్

**అపోనెంట్స్ 2 నుండి 5 గురికి నోటీసులు**

1. -
2. డి. నిరంజన్ తండ్రి బక్కయ్య, ఇంటి నెం. 10/4ఈ, వివేకనందకాలనీ, ఏనుగొండ, మహబూబ్‌నగర్
3. కె.క్రిష్ణయ్య తండ్రి కె.నర్సిములు, పీఈటీ, జడ్పీ హైస్కూల్, పోలేపల్లి, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా.
4. వి.శ్రీనివాసులు తండ్రి వి.వెంకటయ్య, హెచ్.ఎం. జడ్పీ హైస్కూల్, గొల్లపల్లి, జడ్చర్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా.
5. జి.ఎ. విలియమ్ తండ్రి జి.ఆగెస్టైన్, పీఈటీ, మోడ్రన్ ఎయిడెడ్ హైస్కూల్, మహబూబ్‌నగర్.

.. అపోనెంట్స్

డిస్‌ప్యూట్ బాకీమొత్తం రూ.10,32,200/- రాబట్టుకొనుటకు గాను పైన దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో 2 నుండి 5వ అపోనెంట్స్ అయిన మీరు 2-12-2025వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్‌ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా: 2/12/2025

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు



**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : AT ATMAKUR**
**O.S. No. 30 of 2025**

Between :
Smt. Vaddeman Vasantha W/o Ravi Kumar D/o Late Allipuram Dasharatham age 40 Years, Occ : Coolie R/o 4-72, Duppally Village of Madanapuram Mandal, Wanaparthy Dist.

**AND**

**PETITIONER**

**Whom so ever concern**

**RESPONDENT**

TO,
గౌరవ శ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, కోర్టు ఆత్మకూర్ వారి ఆదేశాలను సారం, సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా Allipuram Chandrakala Died on : 18-08-2021 at Duppalli Village of Madanapuram Mandal శ్రీమతి అల్లిపురం చంద్రకళ భర్త : అలిపురం దశరథం, తేది: 18-08-2021 రోజున దుప్పల్లి గ్రామం మదనాపురం గ్రామములో మరణించినది. వారి వారసులుగా వారి ఏకైక కూతురు యగు వడ్డేమాన్ వసంత గారు ఏకైక కూతురుగా వారసులుగా ప్రకటించమని కోర్టు వారి అనుమతి కొరకై గౌ॥ శ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆత్మకూర్ యందు దావా వేయడమైనది. వడ్డేమాన్ వసంత వారసులుగా ప్రకటించుటకు ఎవరికైనాను అభ్యంతరం ఉన్నచో తేద: 27-11-2025 ఉదయం 10-30 గంటలకు హాజరు అయి తగు ఆధారాలతో కోర్టులో తెలుపగలరు.

ఇట్లు,

**K. RAMULU YADAV B.A. L.L.B.,**
Advocate / Notary
H.No. 19-119, Dandugadda Street, Kothakota, Wanaparthy (Dist)
9490412871, 7981541656

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి : శ్రీరామ్ ఆచార్య



**తెలకపల్లి సూర్యన్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య అన్నారు, తెలకపల్లి మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు, ప్రతి ఒక్కరూ బాలల హక్కులను కాపాడాలని సూచించారు, విద్యార్థులు ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు, ఫోన్లో వచ్చే వీడియోలు మెసేజ్లు ఇతరులకు ఫార్వర్డ్ చేయడం లేదా వాటికి తిరిగి రిప్లై ఇవ్వడం చేరదన్నారు, అదేవిధంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని వివరించారు, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని చెప్పారు, మహిళలు బాలికలపై జరుగుతున్న దాడులకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు, షీటీం, చైల్డ్‌హెల్ప్ లైన్ సేవలు వినియోగించుకోవాలని వివరించారు, సంబంధిత ఫోన్ నెంబర్లను ఇస్తూ ఆపదలో వినియోగించాలని కోరారు, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు, రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం గురించి అవగాహన నిర్వహించారు.

## బుక్ కీపర్ రాజీనామా



**వీపనగండ్ల సూర్య న్యూస్ :** వీపనగండ్ల మండలం రంగవర గ్రామానికి చెందిన వివో ఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) కావలి రాజేశ్వరి గత నాలుగు సంవత్సరాలుగా గ్రామ వివోఏగా పనిచేస్తుంది. అయితే రాజేశ్వరిపై గ్రామ సంఘంలో అవకతవకులు జరిగాయి అని కొంతమంది ఆమెపై ఆరోపణలు చేశారు. కానీ ఆమె ఇలాంటి ఆరోపణలకు పాలు పడలేదు అని గ్రామ సంఘంలో ఉన్నటువంటి లీడర్లకు మహిళలకు తెలియజేశారు. కానీ అది అక్కడితో ఆగకుండా మండల సమైక్య ఏపిఎంకు గ్రామంలో వివోఏ పై రివ్యూ చేయమని పై అధికారుల ఆదేశాల మేరకు రివ్యూ జరిపించారు కానీ ఎలాంటి అవకతవకలు జరగలేదు అని ఆ సమావేశంలో తేలింది అయినా కూడా రాజేశ్వరుని ఎలాగైనా విధుల నుండి తొలగించాలని ఏపీఎం ,సీసీ,లకు గ్రామంలో ఉన్న కొంత మంది లీడర్ల ఒత్తిడి పెట్టడంతో ఏపీఎం,సీసీల,కు ఇలాంటి ఇబ్బంది కలగకుండా రాజేశ్వరి అయినటువంటి వివో ఏ తానే తన రాజీనామా లేఖను వీపనగండ్ల మండల సమైక్య ఏపీఎం,కు అందజేసి తనను తీసివేయాల్సిందిగా కోరడమైనది.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ జి.సురేష్



**మల్దకల్ సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాధికారి జి. సురేష్, ప్రధానోపాధ్యాయులుతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వంట సిబ్బందితో మాట్లాడి విద్యార్థులు తినే భోజనం వండే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ పాఠశాలకు సరఫరా అయ్యే మధ్యాహ్న భోజనమునకు సంబంధించి బాగా లేనట్లయితే వెంటనే అట్టి బియ్యంను తిరిగి గోదాముకు పంపించవలెనని ఏమైనా ఇబ్బందులు ఉంటే పై అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలోనూ పాడైపోయిన లేదా పురుగులు ఉన్న బియ్యంతో వంట చేయరాదని, శుభ్రమైన మంచిగా ఉన్న బియ్యమును మాత్రమే ఉపయోగించవలెనని వంట వారికి హెచ్చరించడం జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి రిపోర్టును జిల్లా కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడా మధ్యాహ్నం భోజనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. భోజనం నాణ్యత విషయంలో ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన ఉపేక్షించే పరిస్థితి లేదని ఎంఈఓ జి.సురేష్ హెచ్చరించారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి వాకిటి శ్రీహరి



**ఆత్మకూర్ /మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శ్రీ సాయి తిరుమల ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ చీరల పంపిణీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంతకుముందు ఎట్లా ఉండేది మరి ఇప్పుడు ఎట్లా ఉన్నదొ మహిళలు ఒకసారి గుర్తించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి.. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ శనివారం అమర చింత, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్లో నిర్వహించగా రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఒక్కసారి ఆలోచించాలని ఇంతకుముందు ప్రభుత్వములో మహిళలకు ఎలా ఉన్నది ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పును గమనించాలని కోరారు. గత పది సంవత్సరాల్లో మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో దురదృష్టవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారిని, కానీ ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తూ చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింది. పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్‌కార్డులు, సన్న బియ్యం, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు తీసుకుంటారని ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు మహిళలకే ఇస్తున్నట్లు చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని అన్నారు. కృష్ణా నది పై హైలెవల్ వంతెన నిర్మించి రాకపోకలు సాగించాలని 60 ఏళ్ల కల త్వరలో సాకారం కాబోతుంది అన్నారు. రూ. 123 కోట్ల వ్యయంతో డిసెంబర్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయబోతున్నారని చెప్పారు. రూ. 90 కోట్ల వ్యయంతో ఒక ఆక్వా కల్చర్ కట్టబోతున్నట్లు వెల్లడించారు. ఆత్మకూరు, అమర్చింత మండలాలకు కలిపి 1400 మందికి ఇందిరమ్మ ఇళు మంజూరు చేయడం జరిగిందని, అందరూ త్వరగా ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. ఆత్మకూరు లో డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లి అవస్తలు పడకుండా నేడు ఆత్మకూరులోనే నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం చేసుకుంటున్నామని తెలిపారు. డయాలసిస్ సెంటరుకు జనరేటర్, కంటైనర్ ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే రెండేళ్లలో ప్రతి మండలానికి బిటి రోడ్లు వేయించడం జరుగుతోందని హామీ ఇచ్చారు. మస్తిపూర్ గ్రామంలో సీసీ రోడ్లు వేయించినట్లు తెలిపారు. రెండు మండలాల్లో ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసే బాధ్యత తనపై ఉందని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. ప్రతిఒక మహిళకు ఉచిత చీర ఇవ్వడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. 10500 మంది చేనేత కార్మికులు కష్టపడి నాణ్యమైన చీరలు తయారు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. మహిళల అభివృద్ధికి క్యాంటీన్లు, మహిళా సంఘాలకు పెబ్బేరులో పెట్రోల్ బంక్ మంజూరు చేసినట్లు చెప్పారు . మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ సరోజ, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగరాజు గౌడ్, మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో శ్రీపాద, సమాఖ్య ఏపిఎం పారిజాత, మహిళా సంఘ అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళా సాధికారత

## - ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కోడేరు, సూర్యన్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని మహిళా సాధికారతే లక్ష్యమని ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా శక్తి కోటి మంది మహిళల కు చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మహిళ సాధికారతే లక్ష్యంగా ఉచితంగా రుణాలను అందిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం ఆర్టీసీ బస్సులు, మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మహిళలు అభివృద్ధి చెందుతే ఆ కుటుంబం అన్ని విధాలు గా బాగుపడుతుందని ఆయన పేర్కొన్నారు, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళల పేరుమీదనే ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత సిలిండర్, 200 వరకు ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, అనేక సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం



మహిళలకు మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, వేణుగోపాల్ రావు, మాజీ ఎంపిటిసి సాయిని శ్రీనివాసరావు, జగదీశ్వరరావు, పసుపుల మల్లయ్య, పోడేండ్ల సురేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, చామంతి రాజు, కొమ్మ కురుమయ్య యాదవ్, పెద్ద బాలపీరు, కురుమయ్య, తిరుపతయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 13న రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం

## - డీజే బోయ శ్రీనివాసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** వచ్చేనెల డిసెంబర్ 13న రాజిమార్గం ద్వారా కేసుల పరిష్కారం చేయనున్నట్లు నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని శనివారం జరిగిన కోఆర్డినే షన్ మీటింగ్లో డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబ డుననీ న్యాయమూర్తులకు, పోలీస్ అధికారులకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలి తెలిపారు. పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్‌లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తెలిపారు. తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్, క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఎన్ఐఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసులగురించి ఆరాదీశారు. తదుపరి ఎన్‌బిడబ్ల్యు కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్‌లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమ న్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ డిఎల్ఎస్ఏ వింధ్య నాయక్,డిఎస్పీ. లింగయ్య ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలి




**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు తప్పని సరి చేసినటెట్‌నుంచి మినహాయిం చాలని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణను శనివారం కలిసి మెమొరండంనుతపస్ సభ్యులు విన్నవించారు. ఎన్‌సిటిఇ నిబంధన ప్రకారం 2010 కన్నా ముందు నియమితులైన ఉపాధ్యాయులకు కచ్చితంగా నిబంధనల ప్రకారం మినహాయింపు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వారికి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ,కేంద్ర విద్యా శాఖ మంత్రి తో మాట్లాడుతానని అలాగే వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో తప్పకుండా ప్రస్తావించి మినహాయించే విధంగా చూస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ గౌడ్ వెంకట చలపతి పాల్గొన్నారు.

## వార్డుల రిజర్వేషన్లు ఖరారు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలస్థాయి అన్ని రాజకీయపార్టీల నాయకుల సమక్షంలో మండల పరిధిలోని 42 గ్రామపంచాయతీలలో 354వార్డులకు రిజర్వేషన్లు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. 8గ్రామ పంచాయతీలను గిరిజనులకు, 34 గ్రామపంచాయతీలలో అందరికీ రిజర్వేషన్లు కల్పించినట్లు. అందులో కొన్నింటిని స్త్రీలకు కేటాయిస్తూ లక్కీ డ్రాలో రిజర్వేషన్లను ఎంపిక చేసినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోవింద్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు, టిడిపి మండల అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్ వివిధ పార్టీల నాయకులు ప్రతాప్,మాజీ ఎంపిటిసి నరసింహులు, నీల్యా నాయక్, యాదయ్య, భాస్కర్, సత్యం, ఆనంద్, అమరేష్, రాజశేఖర్, సంతోష్, నరేష్, మచ్చేందర్, నర్సింలు ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వనజ కుమారి, జూనియర్ అసిస్టెంట్స్ దివ్య, మారుతి నందన్ తదితరులు పాల్గొన్నారు.

## పియుపరిధిలోని పలు కోర్సుల పరీక్షఫలితాలు విడుదల



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ శనివారం పరిపాలన భవనములో పలు కోర్సుల ఫలితాలను విడుదల చేసినారు. బి.ఎడ్ 2 వ సెమిస్టర్ 71.98% బి.ఎడ్ 4వ సెమిస్టర్ 93.48%, ఎల్.ఎల్.బి 2వ సెమిస్టర్ 68.85%, ఎల్.ఎల్.బి. 4వ సెమిస్టర్ 86.81%, బి ఫార్మసీ 4వ సెమిస్టర్ 60.40%, బీఫార్మసీ 6వ సెమిస్టర్ 57.77 %, ఎం ఫార్మసీ 2వ సెమిస్టర్ 72.22% బిపిఎడ్ 2వ సెమిస్టర్ 87.13% ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎం అనురాధ రెడ్డి, ఆకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. చంద్రకిరణ్, యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి, కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. కరుణాకర్ రెడ్డి, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఏ. ఈశ్వర్ కుమార్, డాక్టర్ సురేష్ టెక్నికల్ అసిస్టెంట్ గౌతమ్ పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

- మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు, సంక్షేమ పథకాలు
- మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు

జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, గత 15, 20 సంవత్సరా లుగా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఈ రుణాలతో పిండి గిర్నీల ఏర్పాటు, ఆహార ఉత్పత్తుల తయారీ, ట్రాక్టర్స్, వరి కోత యంత్రాలు కొనుగోలు చేసి అద్దెకివ్వడం, ఇతర వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. గోనుపాడు గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కానుందని, మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3 లక్షల ఆదాయాన్ని అర్జించవచ్చు అన్నారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు నడిపేందుకు వీలుగా, వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని, ఫలితంగా మహిళలు బస్సుల యజమానులుగా మారుతున్నారని, పెట్రోల్ బంకుల నిర్వహణతో కూడా లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో గట్టు, మల్దకల్, అలంపూర్ మండలాల్లోనీ సంఘాలకు బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రూ.30 లక్షల చొప్పున సబ్సిడీ మంజూరు చేసిందని, ఆయా సంఘాలు కేవలం రూ. 6 లక్షలు చెల్లిస్తే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీ ద్వారా నడిపిస్తే, వాటి అద్దెల రూపంలోనూ సంపాదించే అవకాశం ఏర్పడిందన్నారు. మునుముందు జిల్లాలోని మిగతా మండలాల్లోని సంఘాలకు కూడా బస్సులు కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించి, మహిళలను బస్సులకు యజమానులను చేయడం జరుగుతుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. ర్యాలంపాడు వంటి ముంపు గ్రామాల్లో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. కొద్ది రోజుల కిందట గోనుపాడు గ్రామంలో మృతి చెందిన ఒక మహిళా సంఘ సభ్యురాలి అంత్యక్రియల నిమిత్తం గ్రామంలోని అన్ని సంఘాల సభ్యులు కలిసి రూ. 36 వేలు జమ చేసి వారి కుటుంబానికి అందజేయడం అభినందనీయమన్నారు. మహిళా సంఘాలతో ప్రతి ఒక్కరిలో సత్సంబంధాలు ఏర్పడడమే కాక, కలిసికట్టుగా ఉండేందుకు ఈ సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. ప్రభుత్వం మరణించిన మహిళ సంఘాల సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించేందుకు రూ. లక్ష బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 80,000 మందికి పైగా మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని, వీరితోపాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన ఆడపడుచులు అందరికీ ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో గ్రామ మహిళా సమాఖ్య భవనాలు లేని మిగతా గ్రామాల్లో కూడా భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, ఎంపీడీవోలు శైలజ, కృష్ణమోహన్, తహసిల్దార్ నరేందర్, డిపిఎం అరుణ, ఆయా మండలాల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, సంగీత, ఇతర సభ్యులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి సూర్యన్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా శక్తి కోటి మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం కల్వకుర్తి పట్టణంలోని మహిళా సమైక్య భవనంలో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రభుత్వం చీరలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, కల్వకుర్తి మండలానికి 8400 చీరలకు గాను ఏడువేల చీరలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఆడపడుచుకు చీరలు అందిస్తామన్నారు, ప్రతి చీరపై ప్రభుత్వము 650 రూపాయల వరకు చెల్లించిందన్నారు, మహిళ సాధికారతే లక్ష్యంగా ఉచితంగా రుణాలను అందిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంద న్నారు, కల్వకుర్తికి దాదాపు కోటి 13 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం సోలార్, పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సులు, వరి కొనుగోలు కేంద్రాలు, చేపల పెంపకం, వంటివి మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు, మహిళలు అభివృద్ధి చెందుతే ఆ కుటుంబం అన్ని విధాలుగా బాగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు, మహిళా పేరుమీదనే ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత సిలిండర్, 200 వరకు ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, అనేక సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు, 25 కోట్లకు గాను 17 కోట్ల 28 లక్షల రుణాలు మహిళలకు అందించమని తెలిపారు, వాటి వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుందని ఎమ్మెల్యే అన్నారు, ఈ సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలు శాలువతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, షేక్ ఎజాస్, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకుడు సంతు యాదవ్, కొండల్, జమ్ముల శ్రీకాంత్, డిపిఎం శ్రీనివాస్, ఏపిఎం చంద్రయ్య, మహిళలు తదితరులు ఉన్నారు.

## 26న పియూలో వాలీబాల్ జట్టు ఎంపిక

**మహబూబ్‌నగర్ పియుసూర్యన్యూస్:** అసోసియేషన్ ఆఫ్ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటటువంటి సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ వాలీబాలు స్త్రీ మరియు పురుషుల జట్ల యొక్క ఎంపికలను ఈ నెల 26 న నిర్వహిస్తున్నట్లు పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి జి ఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్టర్ పూస రమేష్ బాబు గహాజరుకానున్నారు .ఎంపికైన క్రీడాకారులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లోలో పాల్గొనేందుకు స్త్రీల జట్టు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చెన్నైలో జరుగుపోటీల్లో మరియు పురుషుల వాలీబాల్ జట్టు జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడలో డిసెంబర్ 10 నుండి 14 వరకు జరుగు పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు .ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ తమ కాలేజీకి సంబంధించిన బోనఫైట్స్ ఆ కాలేజీ యొక్క ప్రిన్సిపల్ సంతకంతో మరియు వారి యొక్క వయసు 17 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉండాలని పేర్కొన్నారు. ప్రతికళాశాల నుంచి 5 మంది క్రీడాకారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఉప్పల



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని పంజగుల గ్రామానికి చెందిన నిరుపేద ఆర్యవైశ్యుడు పోల శ్రీనివాసులు అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంతిమ సంస్కారాలకు 11 వేల రూపాయల నగదును తన అనుచరుల ద్వారా శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు, నియోజవర్గంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఉప్పల ట్రస్టు ద్వారా ఉప్పల వెంకటేష్ సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకుంటున్నట్లు తన అనుచరులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో దారమోని గణేష్,మాజీ వార్డు సభ్యులు ఖాజా, మాజీ కో ఆప్షన్ సభ్యులు యెలిసా, కొండల్ రెడ్డి, పోల మల్లీశ్వర్, కృష్ణమా చారి,సలీం తదితరులు ఉన్నారు.

## అప్పశివను సన్మానించిన జిల్లా వీరశైవ సంఘం నేతలు



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేటపట్టణంలో వీర శైవ లింగాయత్ అప్పశివ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సామూహిక వివాహాల కార్యక్రమంలో 63 మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించిన అప్ప శివ మరియు వారి ధర్మపత్ని గాయత్రి గార్లను శనివారం నాగర్ కర్నూల్ జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో నాగర్ కర్నూలు జిల్లా వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం, గౌరవాధ్యక్షుడు జెమినీ సురేష్, అధ్యక్షులు కించే గిరిజాశంకర్, ప్రధాన కార్యదర్శి ప్రధానకార్యదర్శి కెంచే రాజేష్ కుమార్, కోశాధికారి కళ్లపు రాజశేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగరాజు, శంకర్, ఉపాధ్యక్షులు శంకర్, అచ్చంపేట లింగ బలిజ సంఘం సభ్యులు శివకుమార్, వీరేశం, కాశీనాథ్, శివయ్య, మరియు సరళ, అప్ప శివ కుటుంబ సభ్యులు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో హెూమ్ గార్డ్‌కు తీవ్ర గాయాలు





**మదనాపురం సూర్య:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ఆమడబాకల గ్రామ సమీపంలో ఎన్ హెచ్ 44 రోడ్డు దగ్గర ప్రమాదం హెూమ్ గార్డ్‌కు తీవ్ర గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకుంది.పూర్తి వివరాలకు వెళితే.. డ్యూటీ కోసం మదనాపురం మండల కొన్నూరు గ్రామానికి చెందిన హెూమ్ గార్డు బాలరాజ్ మరియు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నరేష్ ఇద్దరు హెూంగార్డ్స్ కలిసి గద్వాలలో విధుల నిర్వహణకు వెళున్న సమయంలో ప్రమాదవశాత్తు తుఫాను వాహనం తగిలి బాలరాజుకు తీవ్ర గాయాలు అయినవి .నరేష్‌కు ప్రమాదం తప్పింది.స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్ చేయడంతో వనపర్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు .దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇందిరమ్మ బాటలో మహిళా సంక్షేమం

- మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట
- మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, సూర్యన్యూస్:** ఇందిరమ్మ బాటలో ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ అన్ని రంగాలలో మహిళలకు ప్రోత్సహిస్తూ మహిళా సాధికారకతకు ప్రభుత్వం పెద్దపీట వేసుకున్నదని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం లింగాల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాపాలనలోని ప్రభుత్వ పథకాల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తోందని అన్నారు.రాష్ట్రంలో కోటి చీరల పంపిణీ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి రోజున మహిళలకు చీరల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళల ఆత్మగౌరవానికి పెంచడానికి ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇందిరమ్మ చీరలను సిరిసిల్ల నేత కార్మికుల చేత తయారు చేయిస్తున్నామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నాదని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారంటీల పథకంలో మహిళలకు ప్రాధాన్యమిచ్చామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో మహిళలను భాగస్వాములను చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. మహిళల పేరుతోనే ఇళ్లనిర్మాణం చేపట్టిందని గుర్తుచేశారు. మహిళలను కోటీశ్వరులుగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పని చేస్తున్నదని అన్నారు.గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీ లేని%ఎ% రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. దళారుల ప్రమేయం లేకుండా మహిళా సంఘాలు లాభపడాలనే ఆకాంక్షతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. వడ్డీలేని రుణాలతో పాటు బ్యాంక్ లింకేజీ, ప్రమాద బీమా, రుణ బీమా వంటి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం నుంచి మహిళలకు పెట్రోల్ బంక్లు, ఎలక్ట్రిక్ బస్సులు అందిస్తూ ఆర్థిక బలోపేతానికి కృషి చేసిందన్నారు. అన్ని రంగాలలో మహిళలు రాణించే విధంగా ప్రభుత్వం ఇస్తున్న చేయూతను సద్వినియోగపరచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరాగాంధీలా శక్తివంతమైన మహిళగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్ డిఓ రాజేశ్వరి, తాసిల్దార్ పాండు, మాజీ సింగిల్ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి చెన్నయ్య, ఏపిఎం విజయ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని పాల్గొన్నారు.

# రాజమౌళి వ్యాఖ్యలపై బీజేపీ భగ్గు.. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

- హనుమంతుడిపై వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయి
- బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి
- లేదంటే సినిమాల బహిష్కరణ, ఆందోళనలు తప్పవని హెచ్చరిక



**ఐజ సూర్యన్యూస్:** ప్రముఖసినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఇటీవల చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్. రామచంద్రారెడ్డి మండిపడ్డారు. మొన్న రామోజీ ఫిలింసిటీలో జరిగిన 'గ్లోబల్ ట్రాటర్' ఈవెంట్‌లో రాజమౌళి హనుమంతుడిని ఉద్దేశించి కించపరిచే విధంగా మాట్లాడటం చాలా దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. హిందూ దేవుళ్ల ఇతివృత్తాలతో సినిమాలు తీసి కోట్లాది రూపాయలు గడించిన రాజమౌళి, ఇప్పుడు అవే దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాజమౌళికి నిజంగా సిగ్గు, శరం ఉంటే ఆ సినిమాల ద్వారా వచ్చిన సంపాదన మొత్తాన్ని వెంటనే హిందూ దేవాలయాలకు లేదా ప్రజలకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు.రాజమౌళి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల హిందూ బంధువులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, రాజమౌళి సినిమాలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ అయిజ పట్టణ అధ్యక్షుడు కంపాటి భగత్ రెడ్డి, నాయకులు అంజి, బసన్న గౌడ్, ఖుషి, టి.కృష్ణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత విద్యానభ్యసిస్తూనే సమాజంలో అసమానతలపై కొట్లడాలి - గుమ్మడి నర్సయ్య



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్:** ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యూ) నారాయణ పేట్ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా స్థానిక మెట్రో పంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు ఎస్. సాయి కుమార్ అధ్యక్షతన జరిగిన విద్యార్థి బహిరంగ సభకు ముఖ్య వక్తగా హాజరైన గుమ్మడి నర్సయ్య గారు విద్యార్థులు తమ చదువుతో పాటు సమాజంలోని అనేక అంతరాలపై విద్యార్థులు కొట్లాడాలని తలకిందులుగా ఉన్న సమాజాన్ని సరి చేయాలనీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నేడుదేశంలో ఎలాంటి సామాజిక సమస్యలు ఉన్నాయి వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అని ఆలోచించాలి. మన ప్రజాస్వామ్య దేశంలో మీరు ఉన్నత ఉద్యోగాలు సంపాదిస్తూనే మన పాలకులు ఎలా పాలన కొనసాగిస్తున్నారు అది ఎవరికి ఉపయోగంగా ఉన్నది అని చూడాలి. మన దేశంలో విద్యను, వైద్యాన్ని ఇలా ప్రతి రంగాన్ని పాలకులు ప్రయివేట్‌కు అప్పచెపుతున్నారు ఇలా చేస్తే మన లాంటి పేద మధ్యతరగతి విద్యార్థుల కు విద్యా అందకుండా పోతుంది ఫలితంగా మనం ఇంకా వెనకపడి పోతాం ఇది తప్పు అని ప్రతి విద్యార్థి నినదించాలి. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూనే మీ తల్లి దండ్రులు ఎదుర్కొంటున్న అనేక అంశాలపై గిట్టుబాటు ధరలు కావొచ్చు, స్త్రీ పురుష అసమానతలు కావొచ్చు, కుల మత తారతమ్యాలు కావొచ్చు ఇలా అనేక అంశాలపై అలోచించి పరిస్కారం చూపాలి. మీ పోరాటాలకు మేము నిరంతరం తోడుగా ఉంటామని ముందుకెళ్లాలని అన్నారు ఈ మహాసభలో పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్. ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ నాగేష్, ప్రముఖ న్యాయవాది ఎం.కాళేశ్వర్. పిడిఎస్‌యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి బోయిన్ పల్లి రాము. మాజీ రాష్ట్ర అధ్యక్షులు పి. రామకృష్ణ. మాస్‌లైన్ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి ఏ. సలీమ్, నారాయణ పేట్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బి. అజయ్ కుమార్. జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య. బి. వెంకటేష్. ఉపాధ్యక్షులు గౌస్. జిల్లా కోశాధికారి బి.మహేష్ తదితరులు

## మైనార్టీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎం ఏ.రషీద్



**మక్తల్ సూర్యన్యూస్:** పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల కళాశాలను శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ. రషీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిలోకి వెళ్లి వంటకు వినియోగించే నిత్యవసర సరకులైన బియ్యం, పప్పు, ఉప్పు, పసుపు, మిరప పొడి, పాలు, నూనె, గుడ్లను పరిశీలించి నాణ్యతను చూశారు. పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం, భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాణి ఎలిజబెత్, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న లేబర్ కార్డులను రద్దు చేయాలి : సీఐటీయూ




**దామరగిద్ద సూర్య న్యూస్:** దామరగిద్ద మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని నిరసన తెలియడం జరిగింది. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజలయ్య గౌడ్ సిఐటియు మండల కార్యదర్శి జోషి మాట్లాడుతూ స్వాతంత్రం కంటే పూర్వం నుండి పోరాడి సాధించుకున్న చట్టాలను ఈరోజు కేంద్రం బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కార్డులను రద్దు చేయాలని లేకుంటే దేశవ్యాప్తంగా సిఐటియూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు అంజిలమ్మ లక్ష్మీదేవి అనురాధ మంజుల ఆశా వర్కర్లు ఆనంద చెన్నమ్మ కవిత అరుణ భీంషన్ ఎఫ్ఏ తుల్జా భాయ్ విఓఏ గ్రామపంచాయతీ వర్కర్లు రాకేష్ థామస్ హుస్సేన్ చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు లాభం చేసే లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి - సిఐటియు




**పాలమూరు సూర్యన్యూస్:** దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, పోరాటాలు, ఆందోళన ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిపేస్తూ కార్పొరేట్లకు లాభం చేకూర్చేలా మోడీ ప్రభుత్వం 22వ న దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిఐటి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కురుమూర్తి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గకరమైన చర్య అని, ఇది కార్మిక వర్గానికి చెంపపెట్టు లాంటిదని తెలిపారు.29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి శుక్రవారం కేంద్ర ప్రభుత్వం సిఫార్సులు జారీ చేయడం సరైంది కాదని తెలిపారు.లేబర్ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నామని ట్రేడ్ యూనియన్లు, రైతు వ్యవసాయ, కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు.

## ఓఎంఐఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ సెంటర్ ప్రారంభం




**గద్వాల సూర్యన్యూస్:** గద్వాల్ మండలంలోని జమ్మిచేడు గ్రామంలో ఓఎంఐఎఫ్ (ఆపరేషన్ మెరిసే ఇండియా ఫౌండేషన్) సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ సెంటర్ ను కౌన్సిలర్ శారద, అడ్వకేట్ విజయ్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. గ్రామంలోని ఉన్న పేద దిగువ మధ్యతరగతి చెందిన వాళ్లకు జోగిని, దళిత ఒంటరి మహిళలకు 18 నుండి 45 సంవత్సరాలు ఉన్న మహిళలు ఉచితంగా టైలరింగ్ నేర్చుకోవచ్చు, టైలరింగ్ ద్వారా ఆర్థికంగా ఎదగాలని 10 మిషన్స్ ద్వారా 30 మందికి మహిళ టైలరింగ్ నేర్పించడం జరుగుతుంది. కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నారాయణ మండల కోఆర్డినేటర్ వి అనురాధ, హెల్త్ వర్కర్స్ రేవతి, నాగేంద్రమ్మ, గోవిందమ్మ, కీర్తన, విజయలక్ష్మి, ప్రమీల, అంజనమ్మ, రమాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన కొన్నూరు విద్యార్థులు

### - అభినందించిన ప్రధానోపాధ్యాయులు నాగరాజు



**మదనాపురం సూర్య:** మదనాపురం మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చూపి మండల ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొన్నూర్ విద్యార్థులు రామ్ చరణ్, పరమేశ్వరి మరియు మహేష్ లను కొన్నూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభతో రాణించాలని ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయ బృందం వీరేశం, మోహన్ బాబు, సురేష్ రెడ్డి, ఏ.రమేష్, అలిమ్, ఎం రమేష్ మరియు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చీరలను ప్రతి మహిళ ఇంట్లో ఫంక్షన్లకు దేవాలయాలకు వెళ్లడానికి ప్రత్యేకంగా సిరిసిల్ల నుంచి చేయించడం జరిగింది అని అన్నారు. జిల్లా మైనారిటీ కోఆప్షన్ మెంబర్ కాజా మియా మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకంగా ప్రభుత్వం ద్వారా ఉచిత బస్సు, పెట్రోల్ పంపు మండల మహిళా సమాఖ్య కు ప్రత్యేకంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీకే వెంకటప్ప, ఎంపిటిసి మంజుల కన్ని రెడ్డి మండల నాయకులు ఏపీఎం ఆంజనేయులు సీసీలు కిష్టప్ప, అంజిలప్ప,హనుమంతు, గోపాల్, వివోఏలు తుల్జా భాయ్,నరేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి

### - ఎమ్మెల్యే కుచ్చుకుల్లా రాజేష్ రెడ్డి



**తెలకపల్లి సూర్య న్యూస్:** తెలకపల్లిమండల పరిషత్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ చీరలను మహిళలకు ఎమ్మెల్యే డాక్టర్ కుచ్ కులరాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేయనున్నట్లు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు తెలిపారు, కార్యక్రమంలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలిపించారు.

## కార్మిక వ్యతిరేక కోడ్ల ను రద్దు చేయాలని నిరసన

**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలను కోరుతూ శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల కార్మిక కోడ్ లను గుడ్డిగా ఏకపక్షంగా అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కార్మిక హక్కులను కాల రాస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎర్ర నరసింహులు, ప్రభాకర్, చిన్నికృష్ణ, విశ్వనాథం, యాదమ్మ, మంగమ్మ, జ్యోతి, లక్ష్మమ్మ, చంద్రశేఖర్, కృష్ణా, నరేష్, కందూర్ రాములు పాల్గొన్నారు.

## శబరిమలకు 11 సార్లు పాదయాత్ర చేసిన గురుస్వామి కి సన్మానం చేసిన ధన్వాడ అయ్యప్ప సేవాసమితి



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో 17సార్లు మాలాధారణ వేసి 11 సార్లు మహా పాదయాత్రగా నడిచి ధన్వాడ గ్రామానికి తిరిగి వచ్చిన శ్రీ రాములు అయ్యప్ప గురు స్వామి కి ధన్వాడ సన్నిధానం తరపున చిరు సన్మానం చేయడం జరిగినది ఈ సన్మాన కార్యక్రమంలో సుంకు ఉమేష్ గురుస్వామి జట్రం గోవర్ధన్ గౌడ్ గురుస్వామి ద్యావరీ మల్లేష్ గౌడ్ గురు స్వామి వలికే ఆనంద్ గురుస్వామి ఎర్రగుంట్ల విజయ్ కుమార్ గురుస్వామి నీరటి రాఘవేంద్ర నాయుడు గురుస్వామి, చాకలి అంజనేయులు గురుస్వామి, నరేంద్ర గౌడ్ జట్రం రాజేష్ గౌడ్, కొత్తకావాలి భాస్కర్, మరియు అయ్యప్ప భక్త బృందం ధన్వాడ పాల్గొనడం జరిగినది కురువరాముల అయ్యప్ప పై ఆ హరిహర పుత్రుని కరుణాకటాక్షాలు సదా ఉండాలని ఆశిస్తూ ధన్వాడ అయ్యప్ప సేవా సమితి కోరుకున్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తులకు తప్పిన వ్యాయప్రయాస : మంత్రి



**ఆత్మకూర్ / మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శనివారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వ్యాయాప్రాయసలు తప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదివరకు ఈ ప్రాంతంలో దాదాపు 70, 80 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారు డయాలసిస్ కోసం అటు వనపర్తి లేదా మహబూబ్నగర్ వెళ్ళవలసి వచ్చేదని, చాలా వ్యాయాప్రాయసులతో వెళ్లేవారు అని ఇబ్బందులు తప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ డయాలసిస్ కేంద్రానికి జిల్లా కలెక్టర్ గారు సహాయ సహకారాలు అందించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజుగౌడ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, నియోజకవర్గ నాయకులు తులసిరాజు, ఆత్మకూరు పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్ మిషన్ పనులు పరిశీలించిన రెవిన్యూ శాఖ అధికారి



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ శివారులో 110 సర్వే నెంబర్ నందు నూతనంగా క్రషర్ మిషన్ ఏర్పాటు చేయబడుతుందని సమాచారంతో గురువారం రోజు ఆయా ప్రాంతా రైతులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ గారు రెవెన్యూ శాఖ అధికారులను ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు జరగకుండా చూడాలనే సూచనతో శనివారం రోజు మద్దూరు మండల ఆర్ఐ అమరేందర్ శెట్టి క్రషర్ మిషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రస్తుతానికి ఇక్కడ ఎలాంటి పనులు జరపవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో రోడ్ల మరమ్మతు చేపట్టండి

### - అదనపు కలెక్టర్‌కు బిజెపి వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో అధ్వాన్నంగా తయారైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని బిజెపి నాయకులు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నక్క సత్య నారాయణ, ఓబీసీ సెల్ కన్వీనర్ ఉమాకాంత్ మాట్లాడుతు పట్టణంలోని సెంటర్ చౌక్, సరాఫ్ బజార్,శివాజీ నగర్,పళ్ల రోడ్డు పూర్తిగా ద్వసం అయిందని వాహనాలు కాదుకదా ప్రజలు నడిచి వెళ్ళే పరిస్థితి లేదనీ తెలిపారు. వెంటనే మరమ్మతు చేయించాలని కోరారు.అదనపు కలెక్టర్ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో మహిళా రిజర్వేషన్ డిప్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఎంపీడీవో కార్యాలయంలో మహిళా రిజర్వేషన్ డిప్ సెకండ్ ఆర్డినరీ ఎన్నికలు%-%2025లో భాగంగా ఊట్కూర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం గ్రామపంచాయతీల వార్డుల మహిళా రిజర్వేషన్ కోసం డిప్‌నిర్వహించారు. మండలంలోని 23 గ్రామపంచాయతీల లోని 220 వార్డులకు గాను మహిళా రిజర్వేషన్ ఎంపిక ప్రక్రియను అధికారులు పర్యవేక్షించారు.

## ఆరవ వార్డులో ఉప చెట్లను తొలగించాలి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోని ఆరవ వార్డులో దట్టంగా పెరిగిన కంప చెట్లు ఇతర కలుపు మొక్కలను తొలగించాలని వాడు ప్రజలు అధికారులను కోరుతున్నారు, ఇటీవల కాలంగా కురిసిన భారీ వర్షాల కారణంగా సిసి రోడ్లు, ఇల్ల మధ్యన కంప చెట్లు పెరిగిపోవడంతో పాములు సంచారం చేస్తున్నాయని నిరసన వ్యక్తం చేశారు, అధికారులు వెంటనే స్పందించి కాలనీలో కంపచెట్లు తొలగించి ప్రజల రాకపోగాలకు సౌకర్యం మెరుగుపరచాలని కోరుతున్నారు.

## వ్యాయమం వలన ఆరోగ్యం : రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్



**ఆత్మకూర్/మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శనివారంమున్సిపల్ కార్యాలయ ఆవరణ లో ఓపెన్ జిమ్ ప్రారంభించిన క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాయామం ఆరోగ్యానికి మంచిది అని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ఈ ఓపెన్ జిమ్ కు ప్రజలందరూ ఉదయం కాని సాయంత్రం కాని వచ్చి వ్యాయామం చేయాలని, వ్యాయామం చేయడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ఓపెన్ జిమ్ వల్ల ఈ క్రింద తెలియజేసిన లాభాలు ఉంటాయని తెలిపారు.మెరుగైన మానసిక ఆరోగ్యం,ప్రకృతి మధ్య వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళన మరియు డిప్రెషన్ తగ్గుతాయి. సంతోషకరమైన హార్మోన్లు (ఎండార్ఫిన్స్) మరింత విడుదలవుతాయి, ఇది ఉత్సాహాన్ని, శక్తిని పెంచుతుంది.తాజా గాలి మరియు సూర్యరశ్మి,ఇండోర్ జిమ్‌లతో పోలిస్తే, ఓపెన్ జిమ్‌లలో స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవచ్చు. సూర్యరశ్మి నుండి శరీరానికి అవసరమైన విటమిన్ డి లభిస్తుంది, ఇది ఎముకల ఆరోగ్యానికి మరియు మానసిక స్థితిని మెరుగుపరచడానికి చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. శారీరక ధారుఢ్యం పెంపు ఇక్కడి పరికరాలు గుండె ఆరోగ్యం (కార్డియోవాస్కులర్ హెల్త్), కండరాల బలం మరియు మొత్తం ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడానికి సహాయపడతాయి అని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి గారు, మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ గారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని, వార్డు అధికారులు వారిని ప్రోత్సహించాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంచు మహిళా సంఘాల బలోపేతం కావాలి ఆర్థికంగా ఎదగాలి : అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి



**లింగాల, సూర్య న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా మండల పరిధిలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలోని చెంచుపెంటలు, గ్రామాలలోని చెంచు గిరిజన మహిళలు ఆర్థిక సాధికారికత కోసం సంఘాలను బలోపేతం చేసుకుంటూ పొదుపు చేసుకుని తమ జీవితాన్ని సుఖమయం చేసుకుంటూఎదగాలని అడిషనల్ డిఆర్డివో రాజేశ్వరి సూచించారు. శనివారం లింగాలలోని చెంచు మహిళా సమాఖ్య కార్యాలయాన్ని సందర్శించి చెంచు పొదుపు సంఘాల మహిళలతో సమావేశమై పొదుపు సంఘాల పటిష్టతకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెంచు గిరిజన మహిళలు ఆర్థిక స్థలాంభన సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. చెంచు మహిళలు పొదుపు సంఘాల్లో భాగస్వాములను చేసి సంఘాలను బలోపేతం చేసి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. మహిళలను ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే కొత్త వారికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మహిళలను చైతన్య పరుచుతూ వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ సంఘాలు తరచుగా సమావేశమయ్యి సంఘాల నిర్మాణం వాటి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించుకోవాలని సూచించారు.చెంచు గిరిజన మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవతీసుకుంటూ ప్రభుత్వ కార్యకలాపాలలో మహిళలను భాగస్వాములను చేస్తూ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో చెంచు సమాఖ్య ఏపీఎం ప్రభాకర్, సిసి రాజు, మంజుల, మండల చెంచు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సాలెమ్మ, కార్యదర్శి అలివేల, కోశాదికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సంకపురం రాముడు

### - బ్యాటింగ్, బౌలింగ్ చేసి ఉత్సాహపరిచిన సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు

### - వరాహా ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా నిర్వహణ



**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వరాహ ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్రీడా మైదానంలో కాసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేసి టోర్నమెంట్ ను అధికారికంగా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిలో ఉత్సాహం నింపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో నౌరోజి క్యాంప్ మాజీ సర్పంచ్ భద్రయ్య, కుటకనూర్ మాజీ సర్పంచ్ బిందాస్ కె.కె. లింగన్న, నాయకులు నాగరాజు, రాజు జాన్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా జన్మదిన వేడుకలు



**మదనాపురం సూర్య :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామం లో వనపర్తి జిల్లా బీసీ పోలిటకల్ జెఏసి ఉపాధ్యక్షులు గూడూషా జన్మదిన వేడుకలు కొన్నూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలోఘనంగా జరిగాయి. గూడూషా జన్మదిన సందర్భంగా కొల్లూరు గ్రామంలోని వృద్ధులకు వికలాంగులకు చేతి కర్రలు స్టాండ్లు, అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గూడూషాకు ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు శాల్వా తో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కొన్నూరు గ్రామం లోని అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అరటిపండు పంపిణీ చేయడం జరిగింది. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామ ప్రజల గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రవికుమార్, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు రవీందర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ అశోక్, ట్రెజరర్ నరసింహ, సీనియర్ సభ్యులు, మహేష్ యాదవ్, వాకిటి బాలరాజ్, ఆశన్న, వై రాజు, బొగ్గు పెంటన్న, అజీజ్,పాషా ఖాజా, మైనారిటీ సోదరులు, గ్రామ పెద్దలు, మహిళలు ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుమారం రేపుతున్న హన్మాసానిపల్లి సంఘటన

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని హన్మసానిపల్లి సంఘటన సోషల్ మీడియాలో దుమారం రేపుతుంది.హన్మాసానిపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య ఈనెల 20వ,తేదీన తన కూతురు కొండాపూర్ గ్రామానికి చెందిన చందుతో కులాంతర వివాహం చేసుకుంటానని చెప్పడంతో మనస్థాపానికి గురైన ఎల్లయ్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కాగా ఎల్లయ్య సోదరుడు భీమయ్య కొండాపూర్ చందు కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎల్లయ్య కుటుంబానికి కొంత ఆర్థిక సాయం చేయడానికి ఒప్పందం కుదిరించుకున్నారు.కాగా మండల ఎస్సై విక్రమ్ మధ్యలో కలగజేసుకొని మాకు డబ్బులు ఇవ్వకుండా అడ్డుకున్నాడని,మా దగ్గర కూడా డబ్బులు ఇవ్వమని ఎస్సై అడిగినట్లు భీమయ్య ఆరోపణలు చేశాడు.ఈ విషయమై ఎస్సై విక్రమ్ ను వివరణ కోరగా ఎవ్వరిని నేను డబ్బులు అడగలేదని,నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,భీమయ్య అనే వ్యక్తి నా పైన అసత్య ఆరోపణ చేస్తున్నాడని,భీమయ్య వెనుక కొందరు రాజకీయ నాయకులు ఉండి తనపై అసత్య ఆరోపణలు చేయిస్తున్నారని ఆయన అన్నారు.

## సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ది ప్రత్యేక పాత్ర



**చారకొండ, సూర్య న్యూస్:** సామాజిక సేవలో లైన్స్ క్లబ్లది ప్రత్యేక పాత్ర అని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు, తహసిల్దార్ ఉమా, ఎస్సై వీరబాబులు అన్నారు. శనివారం చారకొండ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లైన్స్ క్లబ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించడంతోపాటు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. శిబిరంలో 265మందికి ఉచితంగా డయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్ల పల్లి శ్రీధర్, జోన్ చైర్మ న్ జూలూరి లింగయ్య, చార్టర్ ప్రెసిడెంట్ కల్మచర్ల రమేష్, ప్రచార కార్యదర్శి గణేష్, మేకల శ్రీనివాస్, గందె రవి, క్యాంపు చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్. నిర్వాహకులు రాముని రామనాథం, జూలూరు శ్యాంసుందర్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్ , మాజీ పిఎసిఎస్ చైర్మన్ గజ్జె యాదయ్య గౌడ్, మండల ఆర్య సంఘం అధ్యక్షుడు రాచమళ్ళ చంద్రశేఖర్, లక్ష్మణ్, జెసిబి వెంకటయ్య, గజ్జ కొండలయ్య, గుండె కొండలయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వలకు మరమ్మతులు

### - టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లే మలుపు వద్ద డ్రైనేజీ కాలువ మరమ్మతులను కాంగ్రెస్ పార్టీ తెలకపల్లి టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు శనివారం సొంత ఖర్చులతో మరమ్మతు చేయించారు, వాహనాల రాకపోకలకు డ్రైనేజ్ మెయిన వాల్ గుంత ఆటంకంగా మారడంతో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు, తెలకపల్లి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు తీసుకున్న చర్యల పట్ల యువకులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులకు అభినందనలు తెలిపారు.

## శ్రీ కురుమూర్తి స్వామినీ దర్శించుకున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్






**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని శనివారం శ్రీ కురుమూర్తి స్వామి వారిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ దర్శించుకున్నారు. అంతకుముందు కొండపైగల ముఖద్వారం వద్ద ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా స్వామివారి ప్రధానాలయంలో శ్రీ కురుమూర్తి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అర్చకులుఆయనకు శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆలయ విశిష్టతను వివరించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సనాతన ధర్మం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయకుండా నాన్చుడు ధోరణి అవలంబిస్తుందన్నారు ప్రతి మండల కేంద్రంలో వందేమాతరం గీతం ప్రాముఖ్యత గురించి తెలుసు కోవాలన్నారు రానున్న ఎన్నికలలో తెలంగాణలో బిజెపి గెలుస్తుంది అన్నారు స్థానిక ఎన్నికలలో బిజెపి బ్రహ్మాండమైన విజయము సాధిస్తాం మన్నారు ఈనెల 30న బిజెపి సమావేశం అనంతరం గ్రామస్థాయి నుంచి బిజెపిని పటిష్టం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు నంబిరాజు దశరథ్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి నరేందర్ జీ ఆంజనేయులు శ్రీకృష్ణ గూడూరు మాసన్న వికాస్ టైలర్ నరసింహ చంద్రన్న తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్స్‌లో వసతులు పరిశీలించాలి

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ లలో కనీస వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ ఆదేశించారు అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్ జిల్లా పంచాయతీ అధికారి నిఖిలతో కలిసి శనివారం ఎం.పి.డి.ఓ లు ఎంపీవోలు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఇందులో జిల్లాలో అన్ని గ్రామలలో గల పోలింగ్ స్టేషన్స్ లో.విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు సౌకర్యం, స్త్రీలకు పురుషులు విడిగా మరుగుదొడ్లు సౌకర్య%శీ%, వికలాంగులు వృద్ధులకు రాంప్ సౌకర్యం, క%శీ%పౌండ్ సౌకర్యం, వసతులు పరిశీలన చేసి మధ్యాహ్నం వరకు రిపోర్ట్ అంద చేయాలని ఆయన ఆదేశించారు.

## వినోద్ జనరల్ హాస్పిటల్ మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలోని డాక్టర్ వినోద్ ఆర్తో జనరల్ హాస్పిటల్లో శనివారం నిర్వహించిన మెఘా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆర్థోపెడిక్ డాక్టర్ వినోద్ గౌడ్ అన్నారు. తమ ఆసుపత్రి ఏర్పాటుచేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. మెడికల్ క్యాంపులో, ఉచిత ఒపీ తో పాటు, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ వైద్యుల చేత ఉచిత వైద్య సలహాలు ఇచ్చామన్నారు. ల్యాబ్ పరీక్షలపై 20శాతం డిస్కౌంట్ను కూడా అందజేశామని, జిల్లా నలుమూలల నుండి రోగులు తరలి వచ్చారని తెలిపారు. అత్యంత ఖరీదైన మోకాళ్ళచిప్ప మార్పిడిని ఒకలక్ష రూపాయలకే చికిత్స చేయనున్నామన్నారు. మెడికల్ క్యాంపులో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మాళవిక, వందమంది పైగా రోగులు, సహాయకులు పాల్గొనగా, 17మంది రక్తదానం చేశారని,ఆరోగ్యబ్లడ్‌సెంటర్‌సిబ్బంది,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## జిల్లాస్థాయి చెకుముకి సంబరాలకు గెలాక్సీ విద్యార్థుల ఎంపిక



**పాలమూరు సూర్య న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాల్లో జిల్లా కేంద్రానికి చెందిన గెలక్సీ హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి జిల్లా స్థాయి సంబరాలకు ఎంపికయ్యారు. చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ద్వితీయ స్థానంలో నిలిచి ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ చేత జిల్లా స్థాయి సర్టిఫికెట్స్ అందుకున్న 8,9,10 తరగతుల విద్యార్థులు వీ. అనీష్ బ్రహ్మ, ఏ.అద్వైత్, టీ.జోషితలను శనివారంపాఠశాలకరెస్పాండెంట్ భానుప్రకాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాస్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

## గౌరెడ్డిపల్లి బిపిఎం శంకరయ్యను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**తెలకపల్లి సూర్యన్యూస్:** మండలపరిధిలోని గౌరెడ్డిపల్లి బిపిఎం జిలకరి శంకరయ్యను శనివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు, ఇటీవల బిపిఎం శంకరయ్య సూర్యాపేటలో నిర్వహించిన ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంక్ సేవక్ యూనియన్ తపాలా ఉద్యోగుల సమావేశంలో బిపిఎం శంకరయ్య తెలంగాణ సర్కిల్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, ఈక్రమంలో బిపిఎం శంకరయ్యను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో మాజీ సర్పంచులు సూర్య బాల గౌడు, చన్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, నాయకులు శంకర్ గౌడ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయ ప్రాంగణంలో జంతుబలి నిషేధం

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ప్రముఖ ప్రతిష్టాత్మకమైన శ్రీశ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలో మూడు రోజులు జంతుబలిని నిషేధిస్తున్నట్లు ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఈఓ నరసింహులు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ శ్రీ మైసమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈనెల 24వ, తేదీ నుండి 26వ తేదీ వరకు నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున మూడురోజులు ఆలయ పరిసర ప్రాంతాలలో జంతుబలులను అనుమతించబడవని భక్తులు ఈ విషయాన్ని గ్రహించి, నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## అర్హత లేని వైద్యం చేస్తే కఠిన చర్యలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** అర్హత లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో పర్యటించిన డాక్టర్ శ్రావణ్ కుమార్ కొల్లూరు గ్రామంలో ఎలాంటి అర్హతలు లేకున్నా ప్రైవేట్ వైద్యం నిర్వహిస్తున్న లక్ష్మణ్ రావు,ఎండి గౌస్ పాషా క్లినిక్లను,పోలీస్ సిబ్బంది సహాయంతో సీజ్ చేయడం జరిగింది.అదే గ్రామంలో మిగతా క్లినిక్లు రవి, ఆంజనేయులు, లక్ష్మి, రవికుమార్‌లు తమ క్లినిక్లకు తాళాలు వేసి వెళ్లిపోయారని,మండల వ్యాప్తంగా ఎలాంటి అర్హత సర్టిఫికెట్స్ లేకుండా, అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డా.శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది శ్రీనివాస్,శరభ లింగం,పోలీస్ కానిస్టేబుల్స్ మధు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాజాపూర్‌లో చీరల పంపిణి చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్

**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్ :** ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన నారాయణపేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి జిల్లా మత్స్య శాఖ చైర్మన్ కాంత్ కుమార్ ఆర్టిఓ మెంబర్ పోషల రాజేష్ నారాయణపేట మాజీ కాంగ్రెస్ జిల్లా యువజన అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి మరియు ప్రముఖ జిల్లా కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు కోట్ల మధుసూదన్ రెడ్డి మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది

## 26న గద్వాలలో 'భీమ్ ఆర్మీ మహా ర్యాలీ'ని విజయవంతం చేయండి



**ఐజ సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 'భీమ్ ఆర్మీ మహా ర్యాలీ'ని జయప్రదం చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు, ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు అయిజ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ర్యాలీకి సంబంధించిన వాల్ పోస్టర్లను వారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షులు నాగర్‌దొడ్డి వెంకట్ రాములు, ఇతర నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం గురించి నేటి యువత తప్పక తెలుసుకోవాలని సూచించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే దిశగా అందరూ కృషి చేయాలని కోరారు.నవంబర్ 26న ఉదయం 10 గంటలకు గద్వాలలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగే ఈ మహా ర్యాలీకి ప్రజలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి, అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి మద్దతు తెలిపి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్పి జిల్లా కో-ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దండోర ఆంజనేయులు, పౌర హక్కుల సంఘం నేత విజయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ రాజు, భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మాచర్ల ప్రకాష్, ఉపాధ్యక్షులు పుట్ట ప్రసాద్, కిరణ్, విఠలాపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
23 నవంబరు 2025

## మంత్రికి వినతి పత్రాన్ని అందజేసిన మత్స్య కార్మికులు



**మాగనూర్ సూర్య న్యూస్ :** మత్స్య సహకార సంఘం భవనాని నిర్మించాలని శనివారం మత్స్య సహకార సంఘం సభ్యులు మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ముదిరాజ్ సోదరుల యెక్క మత్స్య సహకార సంఘం భవన నిర్మాణానికి మాగనూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి మత్స్య సహకార సంఘంలి భవన శంకుస్థాపన చేసి పూర్తి చేసి లిముఖ్యమంత్రి లేదా! మంత్రిలను తీసుక వచ్చి ప్రారంభం చేయిస్తానని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాగనూర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పూంజనూర్ ఆంజనేయలు, ఉపాధ్యక్షులు దండు ఆనంద్, ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్, సంఘం డైరెక్టర్ దండు బస్వరాజ్ పాల్గొన్నారు.

## క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగాబాలల వారోత్సవాలు



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా లోని వివిధ ప్రాంతాలలో నవంబర్ 14 నుండి 20 వరకు 7 రోజులు ఘనంగా బాలల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. 1వ రోజు జవహర్ లాల్ నెహ్రూ జయంతి (బాలల దినోత్సవం ) కార్యక్రమం కోడేరు మోడల్ స్కూల్ మరియు 2 పాఠశాలలు. 2వ రోజు సానియా మీర్జా జన్మదిన కార్యక్రమం వనపట్ల పాఠశాల. 3వ రోజు ప్రసిద్ధ బాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ జన్మదిన కార్యక్రమం నాగర్ కర్నూల్ లో 4వ రోజు ఎస్కాలేటర్ ఆవిష్కర్త నాథన్ ఏమ్స్ జయంతి కార్యక్రమం మండల స్థాయి ఆంగ్ల పదజాల పరీక్ష ఘనపూర్ %ూూ %5వ రోజు బాలీవుడ్"శాంతా రాం"జయంతి కార్యక్రమం 6వ రోజు "ఝాన్సీ లక్ష్మి బాయి"జయంతి కార్యక్రమం ఐతోల్ పాఠశాల7వ రోజు పరుగుల వీరుడు"మిల్కా సింగ్"జయంతి మరియు గణిత మేధావి'%××% చుక్కా రామయ్య"జన్మదిన కార్యక్రమం ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం మిల్కాసింగ్ జయంతి శారదా ఉన్నత పాఠశాల, నాగర్‌కర్నూల్ అనంతవరం (మిల్కా సింగ్ జయంతి బాలల వారోత్సవాలకు గాను మొత్తంగా 33,500 రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. పాల్గొన్న వారు వాస రాఘవేందర్ పోల శ్రీనివాస్ కెపి ప్రసాద్ తదితరులు

## ఆవులోని బావి గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ

### - హాజరైన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం ఆవులోని బావి గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని బీజేపీ నాయకుడు మధు నాగుల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. గువ్వల బాలరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావును గ్రామస్తులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాలరాజు, అచ్చంపేట నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని, ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలతో నల్లమల ప్రాంతంలో బీజేపీ బలం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్, మంగ్య నాయక్, బాలాజీ, ధర్మ నాయక్, జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు, బల్మోరి జానకి, శంకర్ మాదిగ, వావిలాల రమేష్, మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మోగిలి అంజి, సురేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు ఇద్దరికీ తీవ్ర గాయాలు

- ప్రమాదాలు నిత్యం జరుగుతున్న నివారణ కోసం చర్యలు శూన్యం అంటున్న ప్రజలు.
- నిత్యం ప్రమాద సంఘటనతో భయాందోళనలో ప్రజలు.
- రోడ్డు దాటేది ఎలా అంటూ బిక్కుబిక్కుమంటున్న మండల వాసులు
- ప్రభుత్వ పెద్దలు జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజల డిమాండ్





**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల పరిధిలో నేషనల్ హైవే 167పై వావిళ్ల బావి సమీపంలో జరిగిన ప్రమాదం ప్రాంతంలో కలకలం రేపింది. పెద్దకొత్తపల్లికి చెందిన వెంకటేశ్వరరావు కారులో నాగర్‌కర్నూల్ వైపు ప్రయాణిస్తుండగా, అదే సమయంలో బీహార్‌కు చెందిన కూలీలు బద్రి, అర్జున్‌లు రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టడంతో ఇద్దరికీ కాళ్లు, చేతులు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా వారిని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో మండల ప్రజల్లో తీవ్ర భయాందోళన వ్యక్తమౌతుంది. హైవే నిర్మాణ దశలోనే ప్రమాదాలు ఆగడం లేదని, పూర్తయితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు కాంట్రాక్టర్లు నిర్మాణ పనుల్లో భద్రతా చర్యలు పాటించకపోవడమే ప్రమాదాలు పెరగడం వెనుక ప్రధాన కారణమా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోజువారీ ప్రయాణం ప్రజలకు ప్రాణపణంగా మారిందని స్థానికులు అంటున్నారు. రైతులు, వృద్ధులు, వికలాంగులు, బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు ప్రతిరోజూ రోడ్డు దాటేటప్పుడు ప్రమాదం ఎప్పుడు ఎదురవుతుందో తెలియక భయంతో జీవిస్తున్న పరిస్థితి నెలకొంది. ఆదిరాల, ముద్దునూరు, దేసిటికాల్, పెద్దకొత్తపల్లి, బాచారం గేటు, జనుల బోడ గేటు, సాతాపూర్ బస్టాండ్, కల్వకోలు బస్టాండ్, గంటరావుపల్లి స్టేజి, కొత్తపేట స్టేజిఈ ప్రాంతాల్లో హైవే నిర్మాణం కొనసాగుతున్నప్పటి నుంచే ప్రమాదాలు వరుసగా జరుగుతున్నట్లు ప్రజలు పేర్కొన్నారు. రోడ్డు పూర్తికాకపోయినా ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి%ౌ% ఇది అధికారులకు కనిపించడం లేదా? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, హైవేపై రాత్రింబగళ్లు పనిచేసే అన్ని వసతులతో కూడిన ప్రత్యేక అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని, పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో 24 గంటల ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అత్యవసర సేవలను అందుబాటులోకి తేవాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు తక్షణం చర్యలు తీసుకుని ప్రమాదాలను అరికట్టాలని, హైవే భద్రతను కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# భారత రాజ్యాంగాన్ని చదివి తెలుసుకోండి

### - పోటీ తత్వం తోనే విజేతలవుతారు - చట్టాలపై అవగాహన పెంచుకోండి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ మునవర్ హుస్సేన్ లీగల్ భారతదేశంలో భారత రాజ్యాంగం ద్వారా చట్టాల యొక్క రూపకల్పన జరిగిందని అటువంటి భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని మొదటి అదనపు జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ మనోహర్ హుస్సేన్ విద్యార్థులకు చెప్పారు .న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేయబడినటువంటి న్యాయ అవగాహన కార్యక్రమం లో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .మహబూబ్నగర్ పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో జరిగిన ఈ మాట్లాడుతూ ,చట్టాలపై ప్రతి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఆ చట్టాల ద్వారా పరిజ్ఞానం పెరుగుతుందని చెప్పారు .తద్వారా సమాజంలో జరిగే ఎటువంటి అనర్థాల వైపు వెళ్లకుండా ఉంటారని ఆయన అన్నారు .ఇంటర్మీడియట్ వయసులో మనసు పరిపరి విధాలుగా పరిగెత్తుతుందని అటువంటి తాత్కాలిక విషయాలపై ఆకర్షణ పెంచుకోకుండా లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి చదువుకోవాలని చెప్పారు .తాను ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో మంథనిలోని జూనియర్ కళాశాలలో నేలపై కూర్చొని చదువుకున్నానని ఆయన గుర్తు చేశారు .మనం ఎక్కడ ఉన్నాం అనేది కాకుండా ఎంత పరిజ్ఞానాన్ని సంపాదించామనేదే ముఖ్యమని ఆయన చెప్పారు తన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అధ్యాపకుల సహకారంతో తాను న్యాయమూర్తి గా కావడం జరిగిందని పేర్కొన్నారు .ప్రస్తుతం విద్యార్థినీ విద్యార్థులు 18 సంవత్సరాలు నిండకుండానే వివిధ కేసుల్లో బాధితులుగా నేరస్తులుగా నమోదై తాను పనిచేస్తున్న కోర్టుకు వస్తున్నారని ఇటువంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు చెప్పారు .ఆహ్లాదకరమైనటువంటి పోటీ తత్వాన్ని అలవర్చుకొని భవిష్యత్తులో ఎదగాలని ఆయన కోరారు . తాను సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలకు సిద్ధమై చివరి అంచుదాక వెళ్లి వివిధ పోటీ పరీక్షల్లో పరీక్షలు రాసి ఉన్నానని చెప్పారు .అవి కాకపోయినప్పటికీ తన సొంత గ్రామంలో ఓ న్యాయవాది సలహా ద్వారా లా డిగ్రీ పూర్తి చేసి మొదటి పరీక్షలోనే మెజిస్ట్రేట్గా ఎంపిక కావడం జరిగిందనే విషయాన్ని మీరందరూ తెలుసుకోవాలని ఆ దిశగా చదువును కష్టపడుతూనే ఇష్టంగా చదువుకోవాలని ఆయన కోరారు .18 సంవత్సరాల పూర్తి కాకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని అదే విధంగా మత్తు పదార్థాలకు బానిస కాకూడదని టూటౌన్ సీఐ తెలిపారు .ఈ మధ్యకాలంలో 18 సంవత్సరాలు నిండకుండానే వాహనాలను నడిపి ప్రమాదాలను కారణం అవుతున్నారని ఆయన చెప్పారు ప్రమాదాలకు కారణమైనటువంటి యువకులే కాకుండా ప్రమాదానికి గురైనటువంటి కుటుంబాలు కూడా ఎంతో నష్టపోతు న్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .అదేవిధంగా మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైనటువంటి జీవితాన్ని గడపాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ ఇజాజోద్దీన్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు యోగేశ్వరరావు రవి కుమార్ యాదవ్ తగిలి కృష్ణ వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి అకాడమిక్ ఇంచార్జ్ పావని విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఏడుగురు నిందితుల అరెస్టు - వివరాలు వెల్లడించిన ఎస్పీ జానకి




**పాలమూరు సూర్యన్యూస్:** సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఏడుగురు నిందితులను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ డి. జానకి నిందితులు నేరాల వివరాలను వివరాలు వెల్లడించారు. పట్టణంలోని తువగడ్డ, జై నల్లిపూర్ తండాకు చెందిన జర్పుల సురేందర్ నాయక్, కాట్రావత్ హనుమంతునాయక్,,వడ్త్యా రాజు నాయక్, వత్య భాస్కర్ నాయక్ కాట్రావత్ నరేష్నాయక్, రాత్లావత్ సంతోష్ నాయక్,రాత్లావత్ నాయక్, రాత్లావత్ సోమల నాయక్ లు ఆటో డ్రైవింగ్, టైల్స్ వర్క్, మేషన్, ప్లంబర్ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారని, వీరంతా అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఆశతో కలకత్తాకు చెందిన సైబర్ నేరగాళ్లతో శిక్షణ తీసుకున్నారని తెలిపారు. "ధన ఫైనాన్స్ పేరుతో" ఫేస్బుక్లో ప్రకటన ద్వారా లోన్ మంజూరైంది" అంటూ కాల్ చేసి ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్, జీఎస్టీ,టీడీఎస్, మొదటి ఇఎంఐ పేర్లతో నమ్మించి డబ్బులు తీసుకొని ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారని తెలిపారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన సైబర్ క్రైమ్ కేసు ఆధారంగా దర్యాప్తు ద్వారా ఆధునిక సాంకేతిక పద్ధతుల నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుల నుండి ల్యాప్‌టాప్, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు, 5 చిన్న కీప్యాడ్ ఫోన్లు,7 వ్యక్తిగత మొబైల్ ఫోన్లు, , ఆటో, బైక్ తో పాటు 1,50,000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన , అదనపు ఎస్పీ ఎన్.బీ. రత్నం, టూ టౌన్, రూరల్ సీఐలు యిజాజుద్దీన్, గాంధీ నాయక్, రత్నం, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్, విజయ్, ఎస్సైలు చంద్రమోహన్, రవి ప్రకాష్, ఎస్సై వనపర్తి సైబర్ సెక్యూరిటీ బ్యూరో శ్రావణ్ కుమార్, ఎస్సై సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది, కానిస్టేబుల్ లను ఆమె అభినందించారు.

## రాష్ట్రస్థాయి అండర్ 19 క్రికెట్లో సెలెక్ట్ అయిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర సూర్యన్యూస్:** దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థి దొబ్బలి శంకర్ అండర్ 19 క్రికెట్లో రాష్ట్రస్థాయిలో ఎంపికైన సందర్భంగా శనివారం నాడు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి. విద్యార్థిని సలవుతో సత్కరించి ఘనంగా సన్మానించారు అనంతరం వారికి అభినందనలు తెలియజేశారు. వారి వెంట కోచ్ గురువు ఉదయ్. బాబాయ్ గురు ప్రసాద్ తదితరులు ఉన్నారు..

## అమీన్పూర్‌లో స్థల వివాదం : ఇరు వర్గాలపై కేసు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని అమీన్పూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి స్థల వివాదం ఘర్షణకు దారితీసింది. గ్రామానికి చెందిన యానగుంది మల్లేష్ (తండ్రి నర్సప్ప), యానగుంది బీరప్ప (తండ్రి నరసప్ప)ల మధ్య ఇంటి పక్కన ఉన్న స్థలం విషయంలో కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. వివాదం తీవ్రరూపం దాల్చడంతో ఇరు వర్గాలు ఒకరినొకరు రాళ్లు, కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో మల్లేష్, బీరప్పలకు తలపై గాయాలు అయ్యాయి. గాయపడిన వారు శనివారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదులు ఇవ్వగా, రెండు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఊట్కూర్ ఎస్ఐ వి. రమేష్ తెలిపారు.

## ఉప్పునుంతలలో నేడు మహిళలకు చీరల పంపిణీ

### - హాజరుకానున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** రాష్ట్రంలోని మహిళలను గౌరవించే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం భాగంగా, ఉప్పునుంతల మండల కేంద్రంలో నేడు చీరల పంపిణీ కార్యక్రమం జరుగనుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ హాజరవనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చీరలు అందుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## భూభారతి దరఖాస్తుల పరిశీలన ఆర్ఐ రామస్వామి



**తెలకపల్లి సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం రెవెన్యూ అధికారులు దరఖాస్తులను పరిశీలించారు, భూభారతి సదస్సులో స్వీకరించిన 66 సాదా బైనామా కేసులకు సంబంధించి పునః పరిశీలించినట్లు ఆర్ఐ రామస్వామి తెలిపారు, గ్రామ పాలనాధికారి కృష్ణయ్య, వీఆర్ఏ సాయిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంపీడీవోగా లక్ష్మీ నర్సిములు



**చిన్న చింతకుంట సూర్య న్యూస్** చిన్న చింతకుంట మండల పరిషత్ ఇంచార్జి ఎంపీడీవోగా దేవరకద్ర మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ నర్సిములు శనివారం బాధ్యతలు స్వీకరించారు ప్రస్తుతము ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అనారోగ్యం వలన సెలవులో వెళ్లడంతో చిన్న చింతకుంట ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీఓ నర్సింహులు తెలిపారు

## లేబర్ కోడ్ల దిష్టి బొమ్మ దగ్ధం



**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. శనివారం భూత్పూర్ మండల కేంద్రంలో లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కార్య క్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీ. కురుమూర్తి మాట్లాడారు. యాజమాన్య అనుకూల కార్మిక కోడ్లను ఏకపక్షంగా అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ మోసపూరిత చర్యలు, అప్రజాస్వామిక విధానాలపై ప్రజలంతా పోరాడాలని కోరారు. ఈనెల 26న దేశవ్యాప్తంగా జిల్లా మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, రవికుమార్, శివదన్ చెన్నకేశవులు, నరసింహ మున్సిపల్ కార్మికులు భారతమ్మ, అంజమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

# మహిళలకు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో సముచిత స్థానం కల్పిస్తున్న ప్రభుత్వం

### - శిల్పారామంలో మహిళలకు చీరలు పంపిణీ
### - లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో మహిళలకు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శిల్పరామం ఆడిటోరియంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో శిల్పారామంలో మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు యూనిఫాం చీరలు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం ప్రెస్ ప్రకటన మహబూబ్‌నగర్ ఎ శనివారం శిల్పరామం ఆడిటోరియంలో ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభం మహబూబ్నగర్ శిల్పరామం ఆడిటోరియంలో శనివారం ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 1,847 స్వయం సహాయ సంఘాలు (%హాం+ం%) లోని 19,102 మహిళలకు ఉన్నత నాణ్యత గల ఆకాశ నీలం రంగు చీరలను పంపిణీ చేశారు. ఇవి స్వయం సహాయ సంఘాల సభ్యులకు అధికారిక యూనిఫాంగా ఉపయోగించబడనున్నాయి. కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ విజియేందిర బోయి లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని ప్రభుత్వం మహిళలకు కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్. టి సి. బస్సులలో ఉచిత ప్రయాణం,200 యూనిట్ ల వరకు ఉచిత కరెంట్,ఆర్.టి.సి కి.బస్సులు కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వడం,మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు తదితర ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళలు గౌరవం పెంచేలా సిరిసిల్ల నేత కార్మికులు నేసిన నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ ఆసుపత్రిలో డెలివరీ అయిన నియోజకవర్గ మహిళలకు హెల్త్ కిట్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, "వరి" కొనుగోలు, పెట్రోల్ బంకులు, ప్రతి నియోజకవర్గానికి ఒక సోలార్ ప్యానెల్ వంటి పలు కార్యక్రమాల ద్వారా మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో అభివృద్ధి చర్యలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. నాణ్యత చీరలను ప్రతి అర్హులైన మహిళలకు %హాం+ం% ద్వారా పంపిణీ చేసి మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి కేంద్రంగా నిలబెడతామని అన్నారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యతనిచ్చే పాలనను అమలు చేస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, %ణ=ణూ%, మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి నర్సింహులు మహబూబ్‌నగర్ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కె. స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి

### - మాజీ సర్పంచ్ మృతిపై ఎన్నో అనుమానాలు. - పోలీసుశాఖకు సవాలుగా మారిన ఆక్సిడెంట్ కేసు.
### - నందిన్నె గ్రామంలో చోటు చేసుకున్న ఉద్రిక్తత. - రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు.
### - రైస్ మిల్లుపై మృతుడి బంధువుల దాడిని అడ్డుకున్న పోలీసులు.







**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ సర్పంచ్ రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. కేటి.దొడ్డి మండలం నందిన్నె గ్రామానికి చెందిన చిన్న భీమరాయుడు మాజీ సర్పంచ్ అనే వ్యక్తి శుక్రవారం గద్వాలకు పని నిమిత్తం తిరుగు ప్రయాణంలో ధరూర్ మండలం జాంపల్లి దగ్గర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన పలు అనుమానాలకు దారి తీసింది. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి తమ భర్తను హత్య చేయించారని మృతుడి భార్య బంధువులు ఆరోపిస్తున్నారు. 25 మీటర్ల వరకు ఈడ్చికెళ్లి బొలెరో తో గుద్ది హత్య చేయించారని మృతుడి కుటుంబ సభ్యులు ధరూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై మాజీ సర్పంచ్ కేసు పోలీసులకు సవాలుగా మారింది. పథకం ప్రకారమే... తమభర్తను పథకం ప్రకారమే హత్య చేసి రోడ్డు ప్రమాదకంగా చిత్రీకరించారని నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తమ కుటుంబానికి న్యాయం చేస్తామని పోలీసులు మరియు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. అనంతరం డెడ్ బాడీని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. తిరిగి గద్వాల నుండి నందిన్నెకు అంతిమయాత్రగా తీసుకురావడంతో నందిన్నె గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు అప్రమత్తమై భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నందిన్నెలో ఉద్రిక్తత.. కేటి దొడ్డి మండలం నందిన్నె గ్రామానికి మృతుడి భౌతికాయాన్ని తీసుకురాగా మృతుని కుటుంబ సభ్యులు గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో అంతరాష్ట్ర రహదారిపై వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో కోపోద్రిక్తులైన గ్రామస్తులు అదే గ్రామానికి చెందిన వారే హత్య చేశారని, హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామంలో ఉన్న ఓ రైస్ మిల్లుపై దాడికి యత్నించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు భారీ బందోబస్తు తో ఆందోళనకారులను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. మాజీ సర్పంచ్ మృతికి రైస్ మిల్లు యజమానే కారణమంటూ కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ : మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

### - ఇందిరమ్మ ఇండ్ల పండుగ వాతావరణం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత.
### - పేదవారి సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం కాంగ్రెస్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దండు నరసింహ.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శనివారం ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ దండు నరసింహ, మాజీ ఎంపీపీ వి. వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. గ్రామంలోని దాసరి నరేష్, బొల్లె స్వామి ఇండ్ల వద్ద ముగ్గు వేసి నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రభుత్వం యొక్క సంకల్పాన్ని నెరవేర్చాలని నేతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దండు నరసింహ ను గ్రామ ప్రజలు శాలువాలతో సన్మానించి గౌరవించారు. ఈ వేడుకలో మాజీ సర్పంచ్ పగుడాల చిన్నయ్య, చిన్నకొత్తపల్లి రమేష్, నాయినపల్లి సలీం, మడ్డి ఇమాన్ గౌడ్ కాంగ్రెస్ యువ నాయకుడు, పుట్ట కృష్ణవేణి, రాములు, ఎం. హబీబ్, ఎం. నిరంజన్, వద్దే వెంకటస్వామి, బొల్లె నర్సింహ, మారోజు నరేంద్రచారి, పుట్ట రమేష్, ఆర్.ఎం.పి డాక్టర్ నిరంజన్, ఈశ్వర్, వద్దే లింగస్వామి, అల్లవుద్దీన్, మాక్బుల్, మారేడు నారాయణ, కాకం అశోక్, కాకం స్వామి తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేటనియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళలు అభివృద్ధి చెందితేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఈ పథకం మహిళల ఉన్నతి కోసం ఉద్దేశించబడింది అని తెలిపారు.ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని, దానిని కొనసాగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఆడబిడ్డనూ తోబుట్టువుగా భావించి చీర అందిస్తోందని వివరించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఆమె స్ఫూర్తితోనే మహిళలకు రిజర్వేషన్లు, జీరో వడ్డీ రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఉన్న పేదరికపు (బీపీల్) కుటుంబాల్లోని మహిళలు, వితంతువులు, వృద్ధాప్య మహిళలు అందరికీ ఈచీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఉన్నతాధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా బోధించాలి : జిల్లా కలెక్టర్



**ఆత్మకూర్/ మేజర్‌న్యూస్:** ఈవిద్యాసంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికబద్ధంగా బోధించాలని కలెక్టర్ అధ్యాపకులను ఆదేశించారు. శనివారం ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలకు మంజూరు చేసిన నిధుల నుండి విద్యార్థులకు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మాణాలను పరిశీలించారు. అధ్యాపకులతో విద్యార్థుల హాజరు శాతం, విద్యా బోధనల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి సుధీర్ రెడ్డి, ఆత్మకూరు తహసిల్దార్ చాంద్ పాషా,కళాశాల అధ్యాపకులు విశ్వేశ్వర్, సిబ్బంది, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు శనివారం మల్దకల్ మండలం కేంద్రంలోని శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) జాతర నవంబర్ 25 నుంచి డిసెంబర్ 6 వరకు జరగబోయే జాతర బ్రోచర్ పత్రికను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ: నడిగడ్డ భక్తులే కాక ఇతర రాష్ట్రాల నుండి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, త్రాగు నీరు పరిశుభ్రత, బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ ప్రహల్లాద రావు, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న,జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి మధుసూదన్ రెడ్డి సీతారాం రెడ్డి, నాయకులు వెంకటన్న, నర్సింహులు నరేందర్,సవారన్న నాగేంద్ర యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వమిది

- ప్రభుత్వ పథకాలన్నీ మహిళల పేరిటే అమలు
- మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి
- మక్తల్‌లో అట్టహాసంగా ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ



**మక్తల్ సూర్యన్యూస్:** మహిళలు ఆత్మ గౌరవంతో బ్రతకాలని, మహిళాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న ప్రతీ సంక్షేమ పథకం మహిళల పేరిట అమలు చేస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎంరేవంత్ రెడ్డి సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నార న్నారు. అందులో భాగంగానే మహిళలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాల బాధ్యత, ఉచిత బస్ ప్రయాణం, మహిళలకు పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్లు లాంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మక్తల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి పదిమంది చొప్పున మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతప్రభుత్వం తూకం వేసిన నాసిరకం చీరలను పంపిణీ చేస్తే తమ ప్రభుత్వం నాణ్యమైన నేతచీరలను పంపిణీ చేస్తోందన్నారు. ఆడబిడ్డలు చీరలు కడితే చీరకే అందం వచ్చేలా ఉంటుం దన్నారు. గతంలో ఇచ్చినచీరలు పంట పొలాలకు కంచెలుగా మారాయని మంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం సిరిసిల్లలో నేతన్నలు నేసిన రెండు రకాల డిజైన్ గల చీరలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తోందని, మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రాధాన్యం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఆడబిడ్డకు చీరను అందిస్తామన్నారు. చీర సారె తో గౌరవం పెరుగుతుందని, అది తమకు కూడా ఎంతో గౌరవం అని మంత్రి తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి అక్కా చెల్లి, తల్లికి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. అదేవిధంగా నియోజక వర్గంలో కృష్ణా, మాగనూరు మండలాల మినహా మిగతా మండలాల్లో నీటి వనరులు లేవని, నాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టులు తప్ప వేరే ఏమీ లేవన్నారు. కానీ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి నారు మడులు లేని ఊరు ఉండరాదని రూ.4500 కోట్లతో ఒట్టిపోయిన ఈ ప్రాంతంలో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల శ్రీకారం చుడుతున్నారని, వచ్చే నెల 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పథకానికి భూమి పూజ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 28 రాష్ట్రాల్లో అమలు లేని సన్నబియ్యం మనరాష్ట్రంలో ఇస్తున్నామ న్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే కానీ తమ ప్రభుత్వం వరి అంటే ఉరి కాదు సిరి అని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరికి గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు సన్న రకం వరికి క్వింటాకు అదనంగా 500 బోనస్ ఇస్తోందన్నారు. అంతేకాకుండా రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు. అప్పట్లో ఏ దసరా, ఉగాది, దీపావళి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పండగలకు మాత్రమే పేదల ఇంట్లో సోనా అన్నం తినే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి నిరుపేద ఆకలిని సన్న బియ్యంతో వండిన అన్నంతో తీరుస్తున్నామని ఆయన తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం 7.50 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ఇప్పటికి రాష్ట్రఆర్థిక పరిస్థితి బాగా లేకపోయిన తమ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నేర వేరుస్తోందని చెప్పారు. ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లకు 175 కోట్లు ఖర్చు అవుతోందని తెలిపారు. నియోజక వర్గానికి 70 కోట్లతో రోడ్లు వచ్చాయని, కోర్టు, డిగ్రీ కాలేజ్ వచ్చిందని, ఇప్పుడు రూ.200 కోట్లతో మక్తల్ లో పేదింటి పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి వచ్చే నెల 1న సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేయడానికి వస్తున్నారని మంత్రి తెలిపారు. కాయలు, పండ్లు ఉన్న చెట్లకి రాళ్ళ దెబ్బలు ఉంటాయని, ఇచ్చినవి.. వచ్చినవి. అడగరు కానీ, ఒకరిద్దరి కి రాకపోతే తప్పు పట్టడం సమంజసం కాదని అన్నారు. జిల్లాలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో మహిళలు బహిర్భూమికి వెళ్తున్న సందర్భాలు ఉన్నాయని, ఆ పరిస్థితి పోవాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని, లేని వారు దరఖాస్తు చేసుకుంటే వారికి వెంటనే మరుగు దొడ్డి మంజూరు చేసే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పదో తరగతి విద్యార్థుల హాజరు, మార్కుల వివరాలను తెలిపేందుకు చదువుల పండగ పేరిట రూపొందించిన క్యూ ఆర్ కోడ్ తో తల్లిదండ్రులు తమ పిల్లల సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చని మంత్రి తెలిపారు. అంతకు ముందు ఆ వాల్ పోస్టర్ల ను కలెక్టర్ తో కలిసి మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రోజు నుంచి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా ప్రారంభం అయిందని, నాలుగైదు రోజులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు చీరలను పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇందిరా మహిళా శక్తి చీరల కార్యక్రమం గురించి తెలియ జేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మన జిల్లా ప్రగతి చాలా బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి కి ఫోన్ చేసి జిల్లా కేంద్రంలోని మహిళా పెట్రోల్ బంక్ గురించి అడిగి తెలుసుకున్నారని, లాభాలతో నడుస్తున్న నారాయణ పేట మహిళా పెట్రోల్ బంక్‌ను సందర్శించాలని, నారాయణ పేట మహిళా పెట్రోల్ బంక్ ను మోడల్‌గా తీసుకుని మీరు మీమీ జిల్లాల్లో పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసుకోవాలని ఇతర జిల్లాల మహిళా సమాఖ్య సభ్యులకు తెలపడం మన జిల్లాకు గర్వ కారణం అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డిఆర్డిఓ మొగులప్ప, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ అనిల్, డీపీఎంలు, ఏపీఎంలు, మక్తల్‌కు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతిని కాపాడాలి



**పదర.సూర్యన్యూస్:** హిందూ సంస్కృతిని పరిరక్షించుకోవాలని పాలమూరు జిల్లా విభాగ్ సంగాచాలక్ ఏమి రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం నాడు పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీపబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జన జాగరణ కార్యక్రమం మొదలుపెట్టారు. ఓన్ల శనివారం లేకున్నా కానీ శుక్రవారం రోజు మొత్తం మూడు తోపుకొని వచ్చినా కనుమ మూడు రోజులు శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా భారతీయతకు హిందూ ధర్మం ఆయు పట్టుగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఆర్ఎస్ఎస్ చేస్తున్న సేవలు తెలిసేలా జనజాకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి. ప్రభాకర్ రెడ్డి. గోలి శ్రీనివాసులు. రాజగిరి వెంకటేష్. వెంకటేశ్వర చారి. పోలా రమేష్. పుల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757